# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

01.03.2026 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 223 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# క్యాన్సర్ రహిత తెలంగాణే లక్ష్యం

## రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

- ఆడబిడ్డల ఆరోగ్యం కోసం చారిత్రాత్మక ఘట్టం
- కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర
- 3 నెలల పాటు కొనసాగనున్న డ్రైవ్..
- 4 లక్షల మంది బాలికలే లక్ష్యం



"తెలంగాణ రాష్ట్రంలో మహిళలను వేధిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ మహమ్మారిని అంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి ఆస్పత్రిలో శనివారం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ 'హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్'ను అధికారికంగా ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి సర్టిఫికెట్లను అందజేశారు."

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండనున్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు.

మిగతా 2 లో



## మదీనా బస్సు ప్రమాద బాధితులకు
# సర్కార్ భరోసా

**కుటుంబాలకు రూ. 5 లక్షల సాయం**

**సచివాలయంలో 44మందికి చెక్కులు పంపిణీ**

**అండగా ఉంటామని సీఎం రేవంత్ వాగ్దానం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే.

మిగతా 2 లో



# 21 మంది సజీవ దహనం

- కాకినాడ జిల్లాలోని బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
- పలువురికి గాయాలు.. సామర్లకోట సమీపం వేట్లపాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ..
- పీఎం, సీఎంలు, మంత్రుల దిగ్భ్రాంతి.. ఎక్స్‌గ్రేషియా ప్రకటన

4

# స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు.. కొందరి పరిస్థితి విషమం

4



# దేవుడి మీదే పడతావా

- పోయేకాలం దాపురించింది
- అల్లుడి కోసం ఆలయాన్ని బలిస్తారా?
- రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కాదు.. ఇప్పుడు గుళ్లను కూడా కూలుస్తారా అని ధ్వజం
- కోకాపేట శారదాపీఠం కూల్చివేత యత్నాలపై బీఆర్ఎస్ సెగ

3



# శారద పీఠం భూములు కొనసాగింపు

జలమండలికి కేటాయింపులు రద్దు

అధికారులపై సీఎం ఆగ్రహం



2

# విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా

విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ

సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

3





# లండన్ అగ్నిప్రమాదం

నిజామాబాద్ యువకుడు మృతి

2

## భూదాన్ భూముల అక్రమాలపై
# ఉక్కుపాదం

కబ్జాదారుల మాటలు నమ్మి ఆందోళన చెందవద్దు

బాధితులను ఆదుకుంటాం

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

పేదలకు ఇందిరమ్మ ఇళ్ల భరోసా

రాజకీయ దుమారం రేపుతున్న బీఆర్ఎస్ తీరుపై మంత్రి మండిపాటు

..వివరాలు 3లో



## పామాయిల్‌రైతులకు
# శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

2

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి



- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ

2



# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

## గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు

## హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘన

## నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

# లండన్ అగ్నిప్రమాదంలో నిజామాబాద్ యువకుడు మృతి



**నిజామాబాద్, ఫిబ్రవరి 28:** లండన్‌లోని క్రొయిడాన్ ప్రాంతంలో మూడు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో ఏపికి చెందిన గొంతి అభిషేక్ ప్రాణాలు కోల్పోగా, తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న నిజామాబాద్‌కు చెందిన సాంయి శ్రీకర్‌ను వైద్యులు బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. ఒకే రూమ్‌లో ఉంటున్న వీరు ఎంబీఏ పూర్తిచేసి పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. అయితే, ఈ అగ్నిప్రమాదం నుంచి తప్పించుకున్న మరో విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. లండన్ డుప్పాస్ హిల్స్ టెర్రాస్‌లోని రెండు అంతస్తుల నివాసంలో రెండు రోజుల క్రితం గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకు మంటలు, దట్టమైన పొగ వ్యాపించడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సాయి శ్రీకర్ అవయవాలను దానం చేసేందుకు అంగీకరించినట్లు నిజామాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న అతడి తల్లిదండ్రులు వెల్లడించారు.

# దేవాదాయశాఖలో ప్రతి సోమవారం ధర్మవాణి

## అంతర్గత సమస్యలపై ఫిర్యాదుల స్వీకరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఎండోమెంట్స్ కమిషనర్ శ్రీ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన 'ధర్మవాణి' కి శ్రీకారం చుట్టారు. శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్ గారిని కలవవచ్చని తెలిపారు. ఈ 'ధర్మవాణి' కార్యక్రమంలో ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిష్కరించలేని సమస్యల విషయంలో ఎందుకు పరిష్కరించలేక పోయామో కూడా వివరంగా తెలియజేస్తామని తెలిపారు.

# క్యాన్సర్ రహిత తెలంగాణే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం. వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం. కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే. ఈ క్యాన్సర్ 99.7శాతం మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. ఆ వైరస్‌ను అంతం చేయడానికే.. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం అని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు




# మదీనా బస్సు ప్రమాద బాధితులకు సర్కార్ భరోసా



మొదటి పేజీ తరువాయి

మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమా దం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలో చేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని.. మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్బంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీచైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ చైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని.. అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# పామాయిల్ రైతులకు శుభవార్త

- టన్ను గెలల ధర రూ.21546
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత, వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయిం చిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ.12534 ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ.21546 పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం, ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవ్వాల్సి రావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ.50918 రాయితిని 4 సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి కోరారు.

# శారద పీఠం భూములు కొనసాగింపు

## జలమండలికి కేటాయింపులు రద్దు

## అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.



# దేవుడి మీదే పడతావా..

- పోయేకాలం దాపురించింది
- అల్లుడి కోసం ఆలయాన్ని బలిస్తారా?
- రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కాదు.. ఇప్పుడు గుళ్లను కూడా కూలుస్తారా అని ధ్వజం
- కోకాపేట శారదాపీఠం కూల్చివేత యత్నాలపై బీఆర్ఎస్ సెగ



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్లనే కాకుండా, ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారదాపీఠం భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆలయానికి చేరుకుని ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడంతో, హరీశ్ రావు హుటాహుటిన అక్కడికి చేరుకుని పీఠాధిపతులకు మద్దతు ప్రకటించారు.

### అల్లుడి వ్యాపారం కోసం అమ్మవారి ఆలయమా?

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. “వాటర్ వర్క్స్ నిర్మించడానికే ఈ స్థలం కావాలని ప్రభుత్వం చెబుతోంది. కానీ, సరిగ్గా ఇదే ఆలయానికి అవతలే 17 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఆ భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి చెందిన ‘భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్’ సంస్థకు అక్రమంగా కట్టబెట్టారు. అల్లుడి క్రషర్ల కోసం 17 ఎకరాలు ఇస్తూ, హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారదాపీఠం రెండు ఎకరాలను లాక్కుంటారా?” అని నిలదీశారు. ఓఆర్ఆర్ నిబంధనలకు విరుద్ధంగా అక్కడ రెడీమిక్స్ ప్లాంట్లు నడుస్తున్నాయని, బిల్డర్లందరూ తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని సీఎం బెదిరిస్తున్నారని ఆరోపించారు.

### చట్టబద్ధంగా ఇచ్చిన భూమిపై కక్ష సాధింపా?

2019లో కేసీఆర్ ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదంతో, పీఠం నిర్వాహకులు రూ. 1.05 కోట్లు చెల్లించి ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. “ఇక్కడ రాజశ్యామల అమ్మవారి ఆలయం, వేద పాఠశాల, గోశాల ఉన్నాయి. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలన్న కక్షతో భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా? దేవుడి మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. ఆ దేవుడి శాపం రేవంత్ రెడ్డికి తప్పక తగులుతుంది” అని హెచ్చరించారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా అర్ధరాత్రి పోలీసులు వచ్చి భయభ్రాంతులకు గురిచేయడం ఏ రకమైన పాలన అని ప్రశ్నించారు.

### బీఆర్ఎస్ పోరాటం ఖాయం

దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా క్యాబినెట్ మంత్రులు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తేవాలని హరీశ్ రావు కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని స్పష్టం చేశారు. “బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే. రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వం, ఎంత దూరమైనా పోరాడుతాం” అని ఆయన శపథం చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు, పెద్ద ఎత్తున భక్తులు మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దానమిచ్చిన భూమిలో పేదలకు స్థానం లేదా

- పెద్దల ఆక్రమణలు వదిలేసి, పేదల గుడిసెలు కూలుస్తారా
- ఎంపీ ఈటల రాజేందర్‌హా



**ఖమ్మం, ఫిబ్రవరి 28 :** భూదానోద్యమ పితామహుడు వినోబా భావే పేదల కోసం దానం చేసిన భూమిలో, పేదలకు స్థానం లేకుండా చేయడం రాష్ట్ర ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. శనివారం వెలుగుమట్ల ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, కూల్చివేతలకు గురైన బాధితులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. “తొమ్మిది అసెంబ్లీ స్థానాలు కట్టబెట్టిన ఖమ్మం జిల్లా ప్రజల పట్ల అధికార పక్షం కక్ష సాధింపునకు పాల్పడటం శోచనీయం. ముగ్గురు కీలక మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో నిరుపేదలకు రక్షణ లేకుండా పోయింది. హైదరాబాద్‌లో ‘హైడ్రా‘ పేరుతో పేదల ఇళ్లను ఎలా కూల్చారో, అదే విధ్వంసాన్ని ఖమ్మంలో అమలు చేస్తున్నారు“ అని ఈటల ఆరోపించారు. బతుకుదెరువు కోసం సుదూర ప్రాంతాల నుంచి వలస వచ్చి, చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్న అభాగ్యులపై దౌర్జన్యం చేయడం అమానుషమని అన్నారు. వెలుగుమట్ల సర్వే నంబర్లు 147, 148, 149లలో ఉన్న 62 ఎకరాల భూమిలో సగం బడా బాబుల ఆక్రమణలో ఉందని ఈటల స్పష్టం చేశారు. “పేదలు వేసుకున్న గుడిసెలను నేలమట్టం చేసే దమ్మున్న ప్రభుత్వానికి, 31 ఎకరాలను ఆక్రమించుకున్న బడా బాబుల జోలికి వెళ్లే ధైర్యం ఉందా?“ అని సవాల్ విసిరారు. ఏ కోర్టు ఉత్తర్వులూ లేకుండానే, తెల్లవారుజామున 4 గంటలకే భారీ పోలీసు బలగాలతో వచ్చి నిరుపేదల సామాగ్రిని ధ్వంసం చేయడం అధికారుల బానిసత్వానికి పరాకాష్ట అని ధ్వజమెత్తారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని ఈటల హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు డిమాండ్లు చేశారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి అదే స్థలంలో రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, తక్షణ సాయం కింద ప్రతి కుటుంబానికి రూ. 50 వేల నుండి లక్ష రూపాయల వరకు నష్టపరిహారం చెల్లించాలని, అమానుషంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం, పేదల ఇళ్ల కూల్చివేతల్లో మాత్రం వేగం చూపిస్తోందని విమర్శించారు. పేదల ఉసురు తగిలి ఈ ప్రభుత్వం త్వరలోనే పతనం కావడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 99 రోజుల ‘ప్రగతి ప్రణాళిక’

- అధికారులకు సీఎం దిశానిర్దేశం
- ప్రతి శాఖకు సొంత భవనం.. నిర్ణీత సమయంలోనే ఫైళ్ల క్లియరెన్స్!
- ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి
- జూన్ 2 నాటికి కొత్త రూపు



**హైదరాబాద్, ఫిబ్రవరి 28 :** తెలంగాణ పాలనలో వేగం పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించారు. శనివారం సచివాలయంలో వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మార్చి 6 నుండి జూన్ 12 వరకు అమలు చేయాల్సిన 99 రోజుల యాక్షన్ ప్లాన్పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పారిశ్రామికీకరణ, డిజిటల్ గవర్నెన్స్ మరియు ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్చి 6 నుండి 99 రోజుల పాటు ఈ ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతుంది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని, పండుగను ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని, ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలని స్పష్టం చేశారు. పాత సర్వర్లను అప్‌డేట్ చేసి, ఆన్‌లైన్ విధానంలో పనులు వేగవంతం చేయాలని, ఫైళ్లు పెండింగ్‌లో ఉండకుండా నిర్ణీత సమయంలో క్లియర్ చేయాలని సూచించారు. తెలంగాణ పారిశ్రామికంగా దేశానికి ఆదర్శంగా ఉండాలని, 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ‘ఫ్యూచర్ సిటీ’పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. మూసీ పరీవాహక ప్రాంత అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వంద నియోజకవర్గాల్లో ‘తెలంగాణ పబ్లిక్ స్కూల్స్’ ప్రారంభించబోతున్నామని, ప్రభుత్వ విద్యను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. అలాగే, ప్రాంతాల వారీగా ప్రజల మెడికల్ డేటాను సిద్ధం చేయాలని ఆదేశించారు. “ప్రతి ఎన్నికలోనూ ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు. ఇప్పుడు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మేలు చేయడమే మా లక్ష్యం. అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి, ఈ 99 రోజుల ప్రణాళికలో ఎవరికీ మినహాయింపులు ఉండవు” అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మార్చి 4న జరిగే కలెక్టర్ల సమావేశంలో అధికారుల పనితీరుపై లోతుగా సమీక్షిస్తానని ఆయన వెల్లడించారు. సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ అధికారులు మరియు వివిధ శాఖల సెక్రటరీలు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో ఇఫ్తార్ విందు

**పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**



**వికారాబాద్, ఫిబ్రవరి 28 :** పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావం మరియు మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించడం ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

**టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా**

**విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ**

**సీఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఇటీవల సీఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# భూదాన్ భూముల అక్రమాలపై ఉక్కుపాదం

**కబ్జాదారుల మాటలు నమ్మి ఆందోళన చెందవద్దు**

**బాధితులను ఆదుకుంటాం.. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**రాజకీయ దుమారం రేపుతున్న బీఆర్ఎస్ తీరుపై మంత్రి మండిపాటు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 28:** ఖమ్మం జిల్లా వెలుగుమట్ల ప్రాంతంలోని భూదాన్ భూముల వ్యవహారంలో కొందరు కబ్జాదారులు పేదలను అడ్డం పెట్టుకుని చేస్తున్న దందాపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తీవ్రంగా స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేదల ముసుగులో ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్న ముఠాల పట్ల కఠినంగా ఉంటామని, అదే సమయంలో మోసపోయిన అమాయక పేదల పట్ల మానవీయ కోణంలో వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. భూదాన్ భూముల్లో నివసిస్తున్న వారిలో నిజమైన అర్హులైన పేదలను గుర్తించాలని జిల్లా కలెక్టర్‌ను ఇప్పటికే ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ఇందుకోసం 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సిద్ధం చేయాలని కలెక్టర్‌కు సూచించినట్లు చెప్పారు. గత ఆరేడేళ్లుగా ఈ భూముల్లో పేదలు కరెంట్, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస వసతులు లేక దుర్భర పరిస్థితుల్లో బతుకుతున్నారని, వారికి సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టించి ఆత్మగౌరవంతో బతికేలా చేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టరేట్ పక్కనే ఉన్న విలువైన భూమిలో నకిలీ పట్టాలు సృష్టించి, పేదల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసిన ముఠాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు తుమ్మల పేర్కొన్నారు. “ప్రభుత్వ ఆస్తులను కాపాడటం బాధ్యత గల ప్రభుత్వంగా మా విధి. పేదల పేరుతో సాగుతున్న ఈ భూదందాను కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించాయి. కానీ బాధ్యత లేని బీఆర్ఎస్ మాత్రం అక్రమార్కులను కాపాడేలా హంగామా చేయడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం“ అని మండిపడ్డారు.

### సంయమనం పాటించండి

సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాల పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేశానికి లోనుకాకుండా సంయమనంతో ఉండాలని మంత్రి కోరారు. యూట్యూబ్ జర్నలిస్టులపై పోలీస్ కేసులు పెట్టాల్సిన అవసరం లేదని, విచారణ పూర్తయ్యాక వాస్తవాలు తెలిసి వారే పశ్చాత్తాపపడతారని వ్యాఖ్యానించారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో పేదల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యమని, ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరగనివ్వబోనని మంత్రి తుమ్మల పునరుద్ఘాటించారు.



సంపాదకీయం

# చెంపదెబ్బ.. గోడదెబ్బ!

**భారత న్యాయవ్యవస్థ తన స్వతంత్రతను చాటుకుంటూ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో సిబిఐ దర్యాప్తును తప్పుబట్టడం ఒకటయితే, పాఠ్యపుస్తకాల్లో న్యాయవ్యవస్థను కించపరిచేలా ఉన్న అంశాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం మరొకటి. ఈ రెండు పరిణామాలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించాయి.**

దేశంలో రెండు అసాధారణమైన కేసులు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. న్యాయవ్యవస్థ గట్టిగా నిలబడేలా తీసుకున్న చర్యలు ఇప్పుడు రాజకీయ నాయకుల కళు తెరిపిస్తాయా లేదా అన్నది చూడాలి.ముందుగా ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కామ్‌పై ఇచ్చిన తీర్పు ఒకటయితే..ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాల్లో న్యాయవ్యవస్థపై అచ్చేసిన పాఠ్యాంశం మరొకటి. ఈ రెండు కేసుల్లో న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులు లేదా ఆదేశాలు నేరుగా కేంద్రాన్ని ప్రశ్నించాయి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని నిలదీసాయి. ఇంతకన్నా ఘోరం మరోటి ఉండదు. ఎందుకంటే తమ చేతుల్లో ఉన్న అధికారాన్ని గుప్పిట పెట్టుకుని దర్యాప్తు సంస్థల ద్వారా లిక్కర్ కేసును అల్లిన తీరు చూస్తే ఇడి, సిబిఐల పరువు పోయింది. సిబిఐ అధికారిపై విచారణ చేయాలని ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టు జడ్జి చేసిన వ్యాఖ్యలు చూస్తే కేంద్రం సిగ్గుతో తలదించుకోవాలి. ఇక్కడ సిబిఐ ఇంత నిర్లక్ష్యంగా ఓ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసినందుకు బాధపడాలి. అంటే దాని ప్రతిష్టను అదే దిగజార్చుకుంది. కనీస సమాచారం, దానికి తగ్గ అవసరమైన సాక్ష్యాలు లేకుండా ఓ కేసును గాలిలో మేడలు కట్టినట్లుగా అల్లడం వెనక ఎంతటి నిర్లక్ష్యం ఉందో తెలియచేసింది. రాజ్యాంగ పదవిలో ఉన్న సిఎం కేజ్రీవాల్‌ను జైలులో పెట్టారు. ఉపముఖ్యమంత్రి సిసోడియాను జైలులో పెట్టారు. అంటే ఎంతటి దుర్మార్గానికి సిబిఐ, ఇడిలు ఒడిగట్టాయన్నది తేలిపోయింది. ఇదే విషయాన్ని జడ్జి ప్రశ్నించారు. నిజంగానే లిక్కర్ పాలసీ కేసు అన్నది ఓ అభూత కల్పన కేసు. అందులో ముడుపులు ముట్టాయనడానికి ఆధారాలు లేవు. ఈ కేసుతో సిబిఐ తన తీరును మార్చుకోవాలి. పక్కా సమాచారంతో కేసులను చేపట్టాలి. తద్వారా పోయిన ప్రతిష్టను ఇనుమడించేలా చేసుకోవాలి. ఇది సిబిఐ పరువే కాదు, దేశానికి సంబంధించి ప్రతిష్ట కూడా ఇందులో దాగి ఉంది. సిబిఐ సరిగా పనిచేస్తేనే, ప్రజలకు నమ్మిక ఉంటుంది. ఈ కేసులో ఆధారాలు ఉంటేనే హైకోర్టుకు వెళ్లడం మంచిది. అక్కడా భంగపడేకన్నా ఆధారాలు, సాక్ష్యాలను సేకరించాలి. ప్రాథమికి సమాచారం ఉంటేనే ముందుకు నడవాలి. రాజకీయ కక్షసాధింపులకు పాల్పడే కేసుల నుంచి సిబిఐ, ఇడిలలను దూరంగా ఉంచడం మంచిది. నిజానికి కెసిఆర్ హయాంలో జరిగిన అవినీతిపై కేసులు లేవు. జగన్ హయాంలో జరిగిన ఆర్థిక అవతవకతలపైనా కేసులు లేవు. ఇలాంటి వారి వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. వీటిపై చర్యలు తీసుకుంటే రాష్ట్రాల్లో పాలకుల్లో భయం ఉంటుంది. ఇకపోతే మరో కేసులో సుప్రీం చీఫ్ జస్టిస్ చేసిన వ్యాఖ్యలు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపాయి. జాతీయ, విద్యా పరిశోధన, శిక్షణ మండలి ఎన్‌సిఇఆర్‌టి ప్రచురించిన ఎనిమిదో తరగతి సాంఘికశాస్త్రంలో 'కరప్షన్ ఇన్ ది జ్యూడిషియరీ' అనే పాఠ్యాంశం తీవ్ర వివాదమైంది. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సూమోటోగా విచారణకు తీసుకోవడమే గాక.. ఆ సందర్భంగా ఆగ్రహంతో స్పందించిన తీరు, సిజెఐ చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కుదిపేశాయి. 'న్యాయవ్యవస్థ అధికారాన్ని అణచివేసేలా, గౌరవాన్ని కించపర్చేలా, ఉద్దేశ్య పూర్వకంగా చేసిన కుట్రగా ఇది కనిపిస్తోంది. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే ప్రజలు, యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పవిత్రత దెబ్బతినే అవకాశం ఉంది.' అని విచారణ సందర్భంగా సిజెఐ అన్న వ్యాఖ్యలు అక్షర సత్యాలు. జవాబుదారీతనం ఏర్పడేంతవరకు ఈ వ్యవహారాన్ని మేం వదలిబెట్టం. దీని వెనుక ఎవరున్నారో మేం తెలుసుకోవాలనుకుం టున్నామని సిజెఐ అనడం చూస్తుంటే..ఎంతటి నిర్లక్ష్యం ఉందో తేటతెల్లం అయ్యింది. ఈ వ్యవహారంతో కేంద్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి బేషరతుగా క్షమాపణలు చెప్పవలసి వచ్చింది. ఆ చాప్టర్లను ఇద్దరు వ్యక్తులు రూపొందించారని, వారు యుజిసి లేదా మరే మంత్రిత్వ శాఖతోనూ కలిసి పనిచేయడం లేదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వివరణ ఇచ్చారు.ఆ పాఠ్యాంశాన్ని ముద్రించిన ఎనిమిదో తరగతి సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా నిషేధిం చాలని, ఇప్పటికే ప్రచురితమైన పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించడం ద్వారా ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని గట్టిగా నిలదీసినట్లు అయ్యింది. అయితే 8వ తరగతి పాఠ్యాంశం వంటిది హఠాత్పరిణామం కాదు. గత దశాబ్ద కాలంగా ఎన్‌సిఇఆర్‌టి, ఇతర కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థల చర్యలు తరచు వివాదాస్పదంగా మారుతున్న విషయం అందరికీ తెలిసిందే! పాఠ్యాంశాల్లో కొన్ని తొలగింపులు, అర్థరహిత మైన చేర్పులతో మీడియాలో పతాక శీర్షికల్లో వస్తూనే ఉన్నాయి. ఆయా సందర్భాల్లో చరిత్రకారులు, సామాజిక శాస్త్రవేత్తలూ వాటిని ఎత్తిజూపి ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారు. ఇప్పుడు నేరుగా న్యాయ వ్యవస్థనే టార్గెట్ చేయడం, సుప్రీం ధర్మాగ్రహంతో కేంద్రం ఆత్మరక్షణలో పడింది. నేరుగా ప్రధానమంత్రి కార్యాలయమే రంగంలోకి దిగి నష్ట నివారణ చర్యలు చేపట్టవలసి వచ్చింది. ఈ రెండు వ్యవహారాల్లో కేంద్రం నేరుగా దొరికి పోయింది. కేజ్రీవాల్‌ను అణచివేసే కుట్ర జరిగిందన్న ఇక్కడ తెలిసిపోయింది. అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పుట్టుకుని వచ్చిన కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి అయ్యారు. పంజాబ్‌లో పాగా వేశారు. దేశంలో అనేక చోట్ల ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయనను అవినీతి ముద్రతో అణివేసే ప్రయత్నం జరిగిందన్న వాదనలు వచ్చాయి. తెలంగాణలో కెసిఆర్ తనయ కవితను కూడా ఇందులో చేర్చారు. నిజానికి ఈ కేసు బలంగా ఉంటే కోర్టు ఇంత తీవ్రంగా వ్యాఖ్యలు చేసివుండేది కాదు. రాజకీయంగా తీసుకునే నిర్ణయాలకు సిబిఐ, ఇటి లాంటి వ్యవస్థలను దుర్వినయోగం చేయడం తగదు. ఇప్పటికైనా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు మేలుజరిగే మంచి పనులపై దృష్టి సారించాలి. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలి. అందుకు సమర్థవంతులైన అధికారులను నియమించుకోవాలి.

# 21 మంది సజీవ దహనం

- కాకినాడ జిల్లాలోని బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు
- పలువురికి గాయాలు
- సామర్లకోట సమీపం వేట్లపాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు



**కాకినాడ, ఫిబ్రవరి 28:** కాకినాడ జిల్లాలోని సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి.



### ప్రమాద ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన చాలా బాధాకర మన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

### పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనపై ఆరా తసిన సిఎం అధికారులతో మాట్లాడారు. విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రికి ప్రమాద ఘటన గురించి అధికారులు తెలియజేశారు. దీంతో విజయనగరం నుంచే ఉన్నతాధికారులతో సీఎం మాట్లాడారు. ప్రమాదానికి కారణాలు... ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. బాధితులకు అవసరమైన తక్షణ సాయం అందించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఘటనాస్థలంలో అధికారులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేలుడు ఘటనలో బాధిత కుటుంబాలను ఆదుకుంటామని చంద్రబాబు తెలిపారు. బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడు ఘటనపై హోం మంత్రి అనిత స్పందించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తాం అని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పేలుడు ఘటనపై ఇంఛార్జి మంత్రి నారాయణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అత్యవసర చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఘటనాస్థలికి వైద్యులను పంపించి తక్షణ వైద్యసాయం అందించాలని ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# మరోమారు యుద్ధమేఘాలు

**ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణి దాడులు**

**ప్రతిదాడులకు దిగిన ఇరాన్**

**టెలిఅవీవ్, ఫిబ్రవరి 28:** మరోమారు యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్ క్షిపణ దాడులకు దిగింది. అణు ఒప్పందంపై అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడులకు పాల్పడింది. టెహ్రాన్ అంతటా పేలుళ్లు వినిపించాయి. దీంతో ఆ ప్రాంతంలో భారీగా పొగ వ్యాపించింది. అమెరికా సాయంతోనే ఇజ్రాయెల్ ఈ దాడులు చేసినట్లు తెలుస్తోంది. ఈ దాడిని తామే చేశామని టెల్అవీవ్ ప్రకటించింది. శత్రు దేశం నుంచి పొంచివున్న ముప్పును తప్పించేందుకు ఈ దాడులు చేసినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కట్జ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. ఈ క్రమంలో టెల్అవీవ్ సైన్యం తమ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. వైమానిక దాడులు జరిగే అవకాశం ఉన్నందున దేశంలో ఎమర్జెన్సీ ప్రకటించింది. టెల్అవీవ్‌తో సహా పలు ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. స్కూళ్లు, కార్యాలయాలను మూసివేయాలని ఆదేశించింది. ఈ దాడుల్లో అమెరికా హస్తం కూడా ఉన్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియాలో



కథనాలు వస్తున్నాయి. తాజా దాడుల నేపథ్యంలో పౌర విమానాలకు ఇజ్రాయెల్ తన గగనతలాన్ని మూసివేసింది. స్కూళ్లకు సెలవులు ప్రకటించింది. అటు ఇరాన్, ఇరాక్‌లు కూడా గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించాయి. ఇరాన్‌లో మొబైల్ ఫోన్ సేవలు నిలిచిపోయాయి. ఇజ్రాయెల్‌పై ఇరాన్ కూడా ప్రతీకార దాడులు చేపట్టింది. ఇరాన్ వైపు నుంచి క్షిపణులు దూసుకెళ్లాయి. ఈ మేరకు ఆ దేశ మిలిటరీ వెల్లడించింది. ఇజ్రాయెల్-అమెరికా కలిపి కొన్నిగంటల క్రితం ఇరాన్‌పై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ నివాసం, నిఘా ప్రధాన కార్యాలయం సహా మొత్తం 30 ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌వైపు నుంచి స్పందన వచ్చింది.

### విమాన సర్వీసుల రద్దు

ఇరాన్, ఇజ్రాయెల్‌కు పలు దేశాలు తమ విమాన సర్వీసులను రద్దు చేశాయి. పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ఇండిగో, ఎయిరిండియా ప్రకటించాయి. గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితుల దృష్ట్యా ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేసినట్టు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు కీలకమని, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియాకు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన విమానయాన సంస్థల్లో ఎయిర్ ఫ్రాన్స్, ఎయిరిండియా, బ్రిటిష్ ఎయిర్ వేస్, ఐబీరియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, జపాన్ ఎయిర్‌లైన్స్, ఎల్‌ఓటీ ఎయిర్‌లైన్స్, లుఫ్తాన్సా, నార్వేజియన్ ఎయిర్, టర్కిష్ ఎయిర్‌లైన్స్, వర్జిన్ అట్లాంటిక్, ఖతార్ ఎయిర్‌వేస్, ఎయిర్ అల్జీరియా, స్కాండేవియన్ ఎయిర్‌లైన్స్, విజ్ ఎయిర్ ఉన్నాయి.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు.. కొందరి పరిస్థితి విషమం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హొర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా..



ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రెయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

నేటి సాక్షి
కరీంనగర్
ఆదివారం 01 మార్చి 2026

## కుమ్మరి వృత్తిపై అవగాహన..

### మట్టి పాత్రల ప్రాముఖ్యతపై విద్యార్థులకు పాఠం



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కోరుట్ల మండలం లోని ఎఖీన్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానికంగా నిర్వహించిన క్షేత్ర పర్యటనలో భాగంగా సంప్రదాయ వృత్తుల శాస్త్రీయ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. 'కుమ్మరుల సారె'పై మట్టి పాత్రల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా వీక్షించి అవగాహన పొందారు. విద్యార్థులు కుమ్మరి వృత్తిదారులు చక్రంపై మట్టిని ఉపయోగించి పాత్రలను ఎలా తయారు చేస్తారో పరిశీలించారు. మట్టిని శుద్ధి చేయడం నుంచి ఆకారంలోకి తేవడం, ఎండబెట్టడం, కాల్చడం వరకు ప్రతి దశను తెలుసుకున్నారు. సంప్రదాయ వృత్తుల్లో దాగి ఉన్న శాస్త్రీయ విధానాలను ఉపాధ్యాయులు వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ప్లాస్టిక్, రసాయన పదార్థాల వినియోగాన్ని తగ్గించి మట్టి పాత్రలను ఉపయోగించడం ఎంత ముఖ్యమో వివరించారు. మట్టి పాత్రల్లో వండిన ఆహారం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, పర్యావరణానికి అనుకూలమని విద్యార్థులు తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులు ఇటుక బట్టీలను సందర్శించి మట్టితో ఇటుకలను ఎలా తయారు చేస్తారో ప్రత్యక్షంగా గమనించారు. మట్టి మిశ్రమం తయారీ, అచ్చుల్లో నింపడం, ఎండబెట్టడం, భట్టీలో కాల్చడం వంటి దశలను పరిశీలించారు. నిర్మాణ రంగంలో ఇటుకల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు వివరించారు. ఈ క్షేత్ర పర్యటనలో ప్రధానోపాధ్యాయులు మార్గం రాజేంద్రప్రసాద్, సైన్స్ టీచర్ సంజీవ రాణి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

## ఆర్టీసీ బస్టాండ్ డ్రైనేజీలో కంపు

### ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు....

### అధికారులు ఆర్టీసీ అధికారులు.....



**నేటి సాక్షి,నారాయణపేట,(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లా కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న డ్రైనేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్న ఆర్టీసీ అధికారులు గానీ, నారాయణపేట మున్సిపాలిటీ అధికారులు గానీ పట్టించుకోవడంలేదని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు అధికారుల పనితీరుపై విమర్శిస్తున్నారు. పేట ఆర్టీసీ బస్టాండ్లకు రావడానికి దుర్వాసన వల్ల ప్రయాణికులు జంతువుతున్నారు. ఆర్టీసీ అధికారులకు పలుసార్లు విన్నవించిన మున్సిపాలిటీ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు విమర్శిస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న డ్రైనేజీ దుర్వాసన పోగొట్టేందుకు డ్రైనేజీని శుభ్రపరచాలని వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ లో జోరుగా చర్చించుకుంటున్నారు.

## 151 టెంకాయలతో

### మొక్కును చెల్లించుకున్న మరికల్ సర్పంచ్ చెన్నయ్య





**నేటి సాక్షి, నారాయణపేట, ( ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక హనుమాన్ వాడలో శ్రీశ్రీశ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయంలో దిలీప్ కుమార్ తన స్నేహితుడు గూప చెన్నయ్య మరికల్ సర్పంచ్ గా గెలిస్తే 151 టెంకాయలు కొడతా అని మొక్కుకొని ఆ యొక్క మొక్కును శనివారం స్థానిక సర్పంచ్ గూప చెన్నయ్య గారితో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి 151 టెంకాయలు కొట్టి చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టేలర్స్ డే

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



**నేటి సాక్షి - కోరుట్ల.:( రాధారపు నర్సయ్య :**కోరుట్ల పట్టణంలోని శ్రీ శంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టేలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మేరు సంఘ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 27 వ వార్డు బీజేపీ కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు, అధ్యక్షులు రామగిరి గణేష్, సెక్రటరీ గట్ల శ్రీనివాస్, ఆడిటర్స్ కర్నె లక్ష్మణ్, కొట్టూరి రమేష్, సలహాదారులు రామగిరి సత్తయ్య, పెద్ది రమేష్, సంఘ కిషోర్, సభ్యులు రామగిరి లక్ష్మణ్, గట్ల నవీన్, గట్ల అరుణ్ కుమార్, సంఘ శ్రీనివాస్,పెద్ది కిషోర్, తదితరులు హాజరయ్యారు.

# శంషాబాద్ ఏ అక్రమ నిర్మాణాలు

- 111 జీవోకు తూట్లు.. యథేచ్ఛగా వెలుస్తున్న అక్రమ వెంచర్లు!
- రాళ్లగూడలో నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ దందా.. హైడ్రా రంగంలోకి దిగాలని స్థానికుల డిమాండ్

**నేటి సాక్షి:**శంషాబాద్ మండలంలోని రాళ్లగూడ ప్రాంతం అక్రమ నిర్మాణాలకు, అనధికార వెంచర్లకు అడ్డాగా మారుతోంది. జంట జలాశయాలను రక్షించేందుకు ఉద్దేశించిన 111 జీవో పరిమితులను తుంగలో తొక్కడమే కాకుండా, ఓఆర్ఆర్ (ORR) ఎగ్జిట్ సమీపంలోని విలువైన భూముల్లో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తూ రియల్టర్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. అనుమతులు లేని వెంచర్లు: ఎలాంటి డీటీసీపీ (DTCP) లేదా హెచ్ఎండీఏ (HMDA) అనుమతులు లేకుండానే వందలాది ఎకరాల్లో ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. 111 జీవో పరిధిలో లేఅవుట్లకు అనుమతి లేకపోయినా, అక్రమంగా రోడ్లు వేసి వెంచర్లు వెలిశాయి. బహుళ అంతస్తుల నిర్మాణాలు: వెంచర్లతో పాటు భారీ కమర్షియల్ షెడ్లు, బహుళ అంతస్తుల భవనాలు ఎటువంటి అనుమతులు లేకుండానే రేయింబవళ్లు నిర్మిస్తున్నారు. బోర్డుల మాయాజాలం: "ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ" తప్పుడు ప్రచారంతో కొందరు రియల్టర్లు గజం వేల రూపాయల్లో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు: స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఈ అక్రమ కట్టడాల వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక భారీగా చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆందోళన: నిబంధనలు ఉల్లంఘించి కట్టిన ఈ కట్టడాలను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో చిక్కులు తప్పవని, వెంటనే 'హైడ్రా' (HYDRAA) అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. హెచ్చరిక: 111 జీవో పరిధిలో భూములు కొనేవారు ప్రభుత్వ నిబంధనలను సరిచూసుకోవాలని, అక్రమ వెంచర్ల మాయలో పడి మోసపోవద్దని నిపుణులు సూచిస్తున్నారు



# ఐఐటీ నీట్ ఒలింపియాడ్‌లో అభ్యాస విద్యార్థుల ప్రభంజనం



- విద్యార్థులను అభినందించిన ఎంఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్

**నేటి సాక్షి , జగిత్యాల టౌన్, (పూరెళ్ల బాపు ):** ఆల్ ఇండియా ఎల్ ఎఫ్ ఎం ఓ వై 25 –26 ఐఐటి నీట్ ఒలంపియాడ్ ఎగ్జామ్స్ లో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన అభ్యాస పాఠశాల విద్యార్థిని విద్యార్థులు. నేషనల్ 2అం ర్యాంక్ సాధించిన విద్యార్థులు 1.శ్రీయన్ VI , 2.మహీధర్ రెడ్డి VI , 3.మణికంఠ IX, 4.శ్రీ కారుణ్య IX. అదేవిధంగా నేషనల్ 3తీం ర్యాంక్ సాధించిన విద్యార్థులు 1.ప్రాక్యత్ VII. 2 రాజేశ్వరి VII, 3.శ్రీ వరాలిక VIII, 4.సహస్ర VIII, 5.అశ్రీత్ IX, 6.శ్రీ జిత్ IX, 7.భువన్ IX. అదేవిదంగా స్కాలర్ స్ప్రింట్ అవార్డు అఫ్ ఎక్సలెన్స్ అవార్డు ను హంసిని VII క్లాస్ విద్యార్థిని పొందడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ మెమొంటోలు సర్టిఫికెట్లు అందించడం జరిగింది . ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా స్థానిక జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరు కావడం జరిగింది. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందించడం జరిగింది. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్, మెమంటోస్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య మరియు ఆరోగ్యం అనేది విద్యార్థులకు చాలా అవసరం అని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్యాంగా ఉంటేనే విద్య పైన శ్రద్ధ పెరుగుతుంది అని అన్నారు. ఐఐటి నీట్ ఎగ్జామ్స్ లో పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అవగాహన కల్పించడం చాలా అభినందించవలసిన విషయం అన్నారు. అదేవిదంగా స్కూల్ యాజమాన్యం కూడా ఐఐటీ నీట్ ఎగ్జామ్స్ విషయంలో విద్యార్థులకు పోటీ తత్త్వ ఇప్పటినుండే తెలియజేయడం చాలా మంచి సందర్భం అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో పాటు స్థానిక కౌన్సిలర్ కోరుకంటి రాము, మాజీ కౌన్సిలర్ కొలగాని సత్యం, మాజీ కోఆప్షన్ శ్రీనివాస్, పాఠశాల కరస్పాండ్ భోగా రవి ప్రసాద్, శ్రీదేవి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# నయనానందకరం..నరసింహుడి కళ్యాణోత్సవం





- ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ దంపతులు
- పూర్ణకుంభంతో స్వాగతం - ముత్యాల తలంబ్రాలు సమర్పణ

**నేటి సాక్షి - ధర్మపురి,( రాధారపు నర్సయ్య ):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవానికి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కలెక్టర్ దంపతులు ఆలయానికి చేరుకోగానే అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం అర్చకులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజలందరికీ ఆధ్యాత్మిక శాంతి, ఆయురారోగ్యాలు కలగాలని, స్వామివారి దివ్య ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ ప్రసాదించాలని ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, శానిటేషన్ మరియు పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని సురక్షిత త్రాగునీటి సౌకర్యం సమృద్ధిగా కల్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ మరియు సభ్యులు, మున్సిపల్ కమిషనర్, దేవస్థాన ఈవో, తహసీల్దార్లు, ఎంపిడివోలు, పోలీస్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ డా. అంజిరెడ్డి

### శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థి సంఘాల నేతలు



**నేటిసాక్షి, నల్లగొండ :** మహాత్మా గాంధీ యూనివర్సిటీ నూతనంగా రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన డా. ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి ని మహాత్మా గాంధీ యూనివర్సిటీలోని వివిధ విద్యార్థి సంఘాల నేతలు, విద్యార్థులు శనివారం కలిసి శాలువాతో సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలుయజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యూనివర్సిటీ ని రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే ఒక గొప్ప పేరుగాంచిన యూనివర్సిటీగా నిలపాలని, విద్యార్థి సంఘాల నాయకులు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్ స్వేరో, ఎంఎస్ఎఫ్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అధ్యక్షులు మాచర్ల సుధీర్ మాదిగ, పిడిఎస్ యూ యూనివర్సిటీ అధ్యక్షులు హర్ష, బీఆర్ఎస్వి అధ్యక్షులు వాడపల్లి నవీన్, టిఆర్ఎస్వీ అధ్యక్షులు పాకరవి, డిఎస్ యూ అధ్యక్షులు నిర్సనమెట్ల సుధీర్ మహారాజ్, మరియు నాయకులు సతీష్, శివ, నరసింహ తదితర విద్యార్థి నాయకులు తదితరులు

# జగిత్యాలలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

## రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో జగిత్యాల జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, బస్సు, లారీ తదితర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలు మరియు వాటి వల్ల కలిగే ప్రాణ నష్టాలను గణనీయంగా తగ్గించాలనే ఉద్దేశంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేయించడం, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని ఎస్పీ వివరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు, దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో స్పష్టమైన చూపు లేకపోతే ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా సమయానుకూలంగా వైద్య పరీక్షలు చేయించుకోవడం అత్యవసరమని పేర్కొన్నారు. శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు ఆధునిక పరికరాలతో పరీక్షలు నిర్వహించారు. చూపు సమస్యలు గుర్తించిన డ్రైవర్లకు తగిన సూచనలు ఇచ్చి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందజేశారు. అలాగే అవసరమైన మందులు పంపిణీ చేసి, అవసరమైతే తదుపరి చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేసే ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, సీఐలు కరుణాకర్, రవీందర్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, డాక్టర్లు మృదుల రెడ్డి, సుదీప్, పోలీస్ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అష్టలక్ష్మీ సన్నిధిలో.. శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణం

- ప్రణయ కలహోత్సవంతో భక్తుల హర్షధ్వానాలు
- నిత్యహోమాలు, పల్లకీ సేవ, శాత్తుముబైతో ఆధ్యాత్మిక వాతావరణం



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్‌లో కొలువై ఉన్న అష్టలక్ష్మీ ఆలయంలో ద్వాదశి శనివారం సందర్భంగా శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తాయి. శ్రీలక్ష్మీనారాయణుల కళ్యాణ మహోత్సవ వేడుకలను అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రారంభించారు. అనంతరం ప్రణయ కలహోత్సవం నిర్వహించగా, స్వామివారి లీలలు భక్తులను ఆకట్టుకున్నాయి. శాస్త్రోక్త పద్ధతిలో జరిగిన ఈ వేడుకల్లో దంపతులు, కుటుంబ సమేతంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవానుగ్రహం పొందారు. సాయంత్రం 4 గంటల నుండి నిత్యహోమం, మూర్తిమంత్ర హవనం, చతుస్థానార్చన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. యజ్ఞశాలలో అగ్ని జ్వాలల మధ్య వేద పండితులు మంత్రోచ్చారణలు చేయగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సుగంధంతో నిండిపోయింది. పూర్ణాహుతి అనంతరం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం శ్రీలక్ష్మీనారాయణుల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో అలంకరించి ఆలయ ప్రాంగణంలో ప్రదక్షిణగా తీసుకువచ్చారు. భక్తులు 'గోవిందా, గోవిందా' నినాదాలతో స్వామివారిని దర్శించుకున్నారు. శాత్తుముబై, మంగళాశాసనం కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించగా భక్తుల్లో భక్తి ఉత్సాహం కనిపించింది. కార్యక్రమం ముగింపులో భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, సేవా వాలంటీర్లు సమన్వయంతో ఏర్పాట్లు చేయగా కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ద్వాదశి పర్వదినాన జరిగిన ఈ మహోత్సవం కోరుట్ల పట్టణంలో ఆధ్యాత్మికోత్సాహాన్ని నెలకొల్పింది.

# సిరికొండలో తొలి రాష్ట్రపతికి నివాళులు



- చిత్రపటానికి పూలమాలలు వేసి సేవలను స్మరించిన నాయకులు

**నేటి సాక్షి - కథలాపూర్,( రాధారపు నర్సయ్య ):** భారతదేశ తొలి రాష్ట్రపతి, భారతరత్న బాబూ రాజేంద్రప్రసాద్ 63వ వర్ధంతిని శనివారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ రచనలో డా. బాబు రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉన్నత విలువలు ప్రదర్శించి దేశ విదేశ ప్రముఖుల ప్రశంసలు అందుకున్న మహనీయుడని కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణానికి వారధిగా నిలిచిన అసామాన్య నాయకుడిగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా, న్యాయవాదిగా ఆయన చేసిన సేవలు అపూర్వమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణలో చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశ నిర్మాణంలో ఆయన పోషించిన పాత్రను యువత ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలి శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్, గుంట మహేష్, గుండేటి రాజేష్, మంచాల మధుసూదన్, నాంపల్లి శ్రీధర్, దొమ్మటి సతీష్, మహేష్, వెంకటేష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'స్లేట్ హైస్కూల్'లో జాతీయ సైన్స్ దినోత్సవం

## సర్ సి.వి. రామన్ ఆవిష్కరణకు నివాళి





- ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ మోడల్స్
- ఉపాధ్యాయులకు సన్మానం, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్‌లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ శాస్త్ర రంగానికి విశేష సేవలు అందించి భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువచ్చిన సివి.రామన్ ఆవిష్కరణకు గుర్తింపుగా ఈ వేడుకలను అట్టహాసంగా జరిపారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానంపై అవగాహన కల్పించారు. సర్ సి.వి. రామన్ కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, శాస్త్ర పరిశోధనల ద్వారా దేశం సాధించిన పురోగతిని ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల సైన్స్ వర్కింగ్ మోడల్స్, ఎక్స్పరిమెంట్స్, చార్ట్ వర్క్స్ తయారు చేసి ప్రదర్శించారు. నీటి శుద్ధి విధానాలు, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, సౌరశక్తి వినియోగం వంటి అంశాలపై రూపొందించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సృజనాత్మకతకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులు శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యత, దాని విశిష్టత, ఆధునిక జీవితంలో శాస్త్ర పాత్ర గురించి ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులు పరిశోధనా దృక్పథం పెంపొందించుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో సైన్స్ బోధించే ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. సైన్స్ మోడల్స్ తయారుచేసిన ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ స్వప్న, డైరెక్టర్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం....

## అద్భుతంగా వైజ్ఞానిక ప్రదర్శన

## మూఢనమ్మకాల ను నిర్మూలించి, ప్రశ్నించడం అలవర్చుకోవాలి....



**నేటి సాక్షి,నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ని పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. జాతీయ వైజ్ఞానిక దినోత్సవ సందర్భంగా పాఠశాల లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన లో విద్యార్థులు రక్త ప్రసరణ వ్యవస్థ, గుండె కిడ్నీ చెవి ల పని తీరు, ఎలక్ట్రిక్ బెల్ ,ఆటోమేటిక్ రోడ్ స్ట్రీట్ లైట్స్ , రాకెట్ ప్రయోగం మొదలగు అనేక ప్రయోగ కృత్యాలు నిర్వహించారు. మంచి ప్రయోగ కృత్యాలు చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేశ్, సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, అజిమ్, శ్రీవాణి మరియు ఉపాధ్యాయులు శివ శంకర్, సంజీవ్ , శ్రీనివాస్, హిమాన్షు, వెంకటేష్, భారతి , లక్ష్మీ ప్రసన్న, మహమ్మది , శివ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పందిళ్ళపల్లిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



**నేటి సాక్షి ,చౌడేపల్లి:** పందిళ్ళపల్లి పంచాయతీ పందిళ్ళపల్లి గ్రామంలో. ఈ కార్యక్రమం నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా, జరుగుతుందని. పుంగనూరు నియోజకవర్గ యువనాయకులు ఎం. ప్రదీప్ రాజుగారు ఆధ్వర్యంలో పెన్షన్ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ కదిరప్ప పంచాయితీ టిడిపి పార్టీ అధ్యక్షులు ఎస్ కిషోర్ కుమార్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# టైలర్‌లను ఆదుకోవాలి



**నేటి సాక్షి న్యూస్:** ప్రస్తుత రెడీమేడ్ పోటీ ప్రపంచంలో ప్రభుత్వం టైలర్లను ఆదుకోవాలని గజ్జల సంఘ నాయకులు హైదర్ మహిళా సంఘ నాయకురాలు సయ్యద్. సురాజీన్ బి లు అన్నారు అంతర్జాతీయ గజ్జల దినోత్సవం పురస్కరించుకొని .శనివారం స్థానిక గాంధీ వీధిలోని గాంధీ బొమ్మ వద్ద కుట్టు మిషన్ కనిపెట్టిన ,విలియం ఎలియాస్ హోవే చిత్రపటాన్ని ఉంచి ఘనంగా నివాళులు లలిపించారు సమాజంలో రెడీమేడ్ దుస్తుల హవా కొనసాగుతోంది, అని బజ్జీలు బతుకులు నేల చూపులు చూస్తున్నాయని అన్నారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని దర్జీలు మంజునాథ్ మహిళా దర్జీలు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల దోపిడీపై పోలీసుల ఉక్కుపాదం

## ములుగులో అక్రమ గ్రావెల్ మాఫియాపై మెరుపుదాడి

## 6 మంది అరెస్ట్, 6 టిప్పర్లు, హిటాచీ సీజ్



**నేటి సాక్షి గజ్వేల్ :** ప్రభుత్వ భూములను లక్ష్యంగా చేసుకుని అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలిస్తున్న ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ములుగు మండలం కొక్కొండ గ్రామ పరిధిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందం, ములుగు పోలీసులతో కలిసి శనివారం తెల్లవారుజామున మెరుపుదాడి నిర్వహించింది. నమ్మదగిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు ప్రభుత్వ భూమి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మోరాన్ని తవ్వి తరలిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో అక్రమ రవాణాకు వినియోగిస్తున్న 6 టిప్పర్ లారీలు, తవ్వకాలకు ఉపయోగిస్తున్న టాటా హిటాచీ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల చెరలో పడిన నిందితులు: గంట ఇంద్రసేన (మామిడ్యాల), దర్శనం కరుణాకర్ (ములుగు), రాజేందర్ పాశ్వాన్ (జార్ఖండ్ స్వస్థలం), సల్లూరి మల్లికార్జున్, కుంటబోయిన వీరేశం (బంగ్లావెంకటాపూర్), కర్రె దినేష్ (గజ్వేల్)గా గుర్తించారు. ఈ ముఠా కొంతకాలంగా ప్రభుత్వ భూమిని లక్ష్యంగా చేసుకుని అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న టిప్పర్ వాహనాల నెంబర్లు: టూ 07 ఖదీ 8343, TS 36 T 3711, TS 36 T 5698, TS 08 UG 4245, TS 36 T 6304, TG 12 T 1988. ప్రభుత్వ ఆస్తులను దోచుకునే ప్రయత్నం చేసే వారిపై ఎలాంటి ఉపశమనం ఉండదని ములుగు ఎస్ఐ రఘుపతి స్పష్టం చేశారు. అక్రమ తవ్వకాలు, ఖనిజ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# జమ్మూకాశ్మీర్ సంచలనం

## 67 ఏళ్ల తర్వాత మొదటిసారి రంజీ ట్రోఫీ కైవసం

**బెంగళూరు:** హుబ్లీ వేదికగా జరిగిన రంజీ ట్రోఫీ 2026 ఫైనల్ పోరులో జమ్మూ అండ్ కాశ్మీర్ జట్టు కర్ణాటకపై చారిత్రాత్మక ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ మెగా టోర్నీలో జమ్మూకాశ్మీర్ జట్టు 67 ఏళ్ల తర్వాత మొదటి రంజీ ట్రోఫీ టైటిల్‌ను కైవసం చేసుకుంది. శుభమ్ పుండిర్ తన సెంచరీతో మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. ఆ తర్వాత ఔకిబ్ నబీ ఐదు వికెట్లు తీయడం జేఅండ్‌కే 291 పరుగుల ఆధిక్యాన్ని సాధించడంలో సహాయపడింది. ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు జరిగిన ఈ నిర్ణయాత్మక పోరులో జమ్మూకాశ్మీర్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఆధిపత్యం ప్రదర్శించి సత్తా చాటింది. మొదటి ఇన్నింగ్స్‌లో జే అండ్ కే ఏకంగా 584 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఆ జట్టులో శుభమ్ పుండిర్ 121 పరుగులతో అద్భుత సెంచరీ బాదగా, యావర్ హసన్ (88), సాహిల్ లోత్రా (72), కెప్టెన్ పరాస్ డోగ్రా (70), కన్హయ్య వాధావన్ (70) అర్ధసెంచరీలతో కీలక పాత్ర పోషించారు. కర్ణాటక బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 5 వికెట్లతో రాణించినప్పటికీ, మిగితా బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు.

అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్ణాటక జట్టు జమ్మూకాశ్మీర్ బౌలర్ల ధాటికి తలవంచింది. కేవలం 293 పరుగులకే కర్ణాటక జట్టు కుప్పకూలింది. ఓపెనర్ మయాంక్ అగర్వాల్ 160 పరుగులతో ఒంటరి పోరాటం చేసినా, ఇతర స్టార్ ఆటగాళ్లు కె.ఎల్. రాహుల్ (13), దేవదత్ పడిక్కల్ (11), కరుణ్ నాయర్ (0) విఫలమయ్యారు. జమ్మూకాశ్మీర్ బౌలర్లలో ఆకిబ్ నబీ 5 వికెట్లతో కర్ణాటక బ్యాటింగ్ వెన్నువిరిచాడు. దీనితో జమ్మూకాశ్మీర్‌కు 291 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా జమ్మూకాశ్మీర్ నిలకడగా ఆడి 4 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఓపెనర్ ఖమ్రాన్ ఇక్బాల్ 160 పరుగులతో అజేయంగా నిలిచి కర్ణాటక బౌలర్లను విసిగించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీతో జట్టు భారీ స్కోరుకు పునాది వేసిన శుభమ్ పుండిర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. హుబ్లీ మైదానంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ జమ్మూ కాశ్మీర్ క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

# మహేంద్ర సింగ్ ధోనికి భారీ షాక్!

ఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనికి బిగ్ షాక్ తగిలింది. జార్ఖండ్ స్టేట్ హౌసింగ్ బోర్డు అధికారులు అతడికి నోటీసులు జారీ చేశారు. మైదానంలో వివాదరహితుడగా, మిస్టర్ కూల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న ధోనికి నోటీసులు రావడంపై అతడి అభిమానులతో పాటు అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. జార్ఖండ్‌లోని హర్మూ రోడ్‌లో గృహ అవసరాల నిమిత్తం ధోని రెసిడెన్షియల్ ప్లాట్ సొంతం చేసుకున్నాడు. దీనిని కేవలం నివాస స్థలంగా మాత్రమే ఉపయోగించాలని జార్ఖండ్ స్టేట్ హౌసింగ్ బోర్డుస్పష్టం చేసింది. అయితే, ఈ ప్లాట్‌లో డయాగ్నస్టిక్ సెంటర్ నడుపుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. అక్కడి నుంచి ధోని కొత్త ఇంటికి మారిన తర్వాతే ఆరోపణలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో హౌసింగ్ బోర్డు విచారణ చేపట్టి.. ధోనికి నోటీసులు జారీ చేసింది. వివరణ ఇచ్చేందుకు ఇదే ఆఖరి అవకాశమని నోటీసుల్లో పేర్కొన్నట్లు సమాచారం. ధోనిపై వస్తున్న ఆరోపణలు నిజమని తేలితే అతడికి ఇచ్చిన ప్లాట్ కేటాయింపును రద్దు చేస్తారు. హౌసింగ్ బోర్డు చైర్మన్ సంజయ్ లాల్ పాశ్వాన్ మాట్లాడుతూ.. 'గృహ అవసరాల నిమిత్తమే ఈ ప్లాట్‌ను ధోనికి కేటాయించాం. అక్కడ వాణిజ్యపరమైన కార్యకలాపాలు జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చింది. అందుకే ధోనికి నోటీసులు జారీ చేశాం. అయితే, ధోని ఒక్కరికే కాకుండా హర్మూ రోడ్డులో ప్లాట్లు సొంతం చేసుకున్న మరికొందరిపై కూడా ఇలాంటి ఆరోపణలే రాగా.. వారిని కూడా నోటీసులు జారీ చేశాం. ఒకవేళ ఆరోపణలు నిజమని తేలితే వారి కేటాయింపులను రద్దు చేసి.. ప్లాట్లను వెనక్కి తీసుకుంటాం' అని ఆయన స్పష్టం చేశారు. తన అద్భుతమైన సారథ్య నైపుణ్యాలతో టీమిండియాకు ఏకంగా మూడు ఐసీసీ టైటిళ్లు అందించాడు. ఈ ఘనత సాధించిన ఏకైక భారత కెప్టెన్‌గా ధోని నేటికీ కొనసాగుతున్నాడు.



# పాకిస్థాన్‌కు శ్రీలంక షాక్

## మ్యాచ్‌కు ముందే సెమీస్ రేసు నుంచి పాక్ అవుట్




**శ్రీలంక:** పాకిస్థాన్ పని అయిపోయింది. శ్రీలంకతో పాటు పాకిస్థాన్ ఇంటి బాట పట్టింది. శనివారం శ్రీలంక, పాకిస్థాన్ మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరుగుతోంది. అయితే, మ్యాచ్ తుది ఫలితం రాకముందే పాకిస్థాన్ సెమీ-ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. శ్రీలంక టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. సాహిబ్జాదా ఫర్హాన్ సెంచరీ చేసినా ఫలితం లేకపోయింది. పాకిస్థాన్ శ్రీలంకకు 213 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ఒకవేళ పాకిస్థాన్ బౌలర్లు శ్రీలంకను 147 పరుగులకే పరిమితం చేసి ఉంటే, సెమీ-ఫైనల్‌కు చేరుకునేది. అయితే, శ్రీలంక 16వ ఓవర్‌లో 147 మార్కును ఇప్పటికే దాటింది. శ్రీలంక బ్యాటింగ్ ఇంకా కొనసాగుతోంది. 16.2 ఓవర్ల వద్ద శ్రీలంక స్కోర్ 157 పరుగులకు చేరుకుంది. గ్రూప్-2 నుంచి ఇప్పటికే ఇంగ్లండ్ సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. ఇక రెండో స్థానం బరిలో న్యూజిలాండ్ (+1.390 ఎన్‌ఆర్‌ఆర్) తో పాకిస్థాన్ (-0.461 ఎన్‌ఆర్‌ఆర్) పోటీ పడుతోంది. కివీస్‌ను వెనక్కి నెట్టాలంటే లంకపై పాక్ ఒక భారీ మిరాకిల్ చేయాల్సి ఉండేది. పాకిస్థాన్ మొదట బ్యాటింగ్ చేస్తే కనీసం 64 పరుగుల తేడాతో విజయం సాధించాలి. కానీ.. ఇక్కడ అది సాధ్యం కాలేదు. మరోవైపు.. 213 పరుగుల లక్ష్యఛేదనలో శ్రీలంక పేలవంగా ఆడింది. నసీమ్ షా వేసిన రెండో ఓవర్లోనే పాతుమ్ నిస్సాంక వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత శ్రీలంక 33 పరుగుల వద్ద రెండో ఎదురుదెబ్బను చవిచూసింది. ఆ తర్వాత చరిత్ అసలంకా బాగా బ్యాటింగ్ చేసి, స్కోరును 75 పరుగులకు చేర్చి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత శ్రీలంక 94 పరుగుల వద్ద నాలుగో ఎదురుదెబ్బను, 101 పరుగుల వద్ద ఐదో ఎదురుదెబ్బను చవిచూసింది. ఎట్టకేలకు శ్రీలంక తనతో పాటు పాకిస్థాన్‌ను సైతం ఇంటికి తీసుకెళ్లింది.

# క్రికెట్ పండగకు ముహూర్తం ఖరారు

**ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 (ఐపీఎల్19వ సీజన్) సందడి మొదలైంది. అయితే, షెడ్యూల్ విషయంలో బీసీసీఐ ఒక కీలక మార్పు చేసినట్లు సమాచారం. తొలుత మార్చి 26న ప్రారంభం కావాల్సిన ఈ ధనాధన్ టోర్నీ, ఇప్పుడు రెండు రోజులు ఆలస్యంగా అంటే మార్చి 28 (శనివారం) నుండి ప్రారంభం కానుందని సమాచారం. మే 31న గ్రాండ్ ఫైనల్ జరగనుందని టాక్. ఈ నేపథ్యంలో అసలు ఐపీఎల్ ఎందుకు ఆలస్యమవుతోంది? ఎన్నికల ఎఫెక్ట్ ఏయే జట్లపై పడనుంది? బీసీసీఐ ప్లాన్ ఏంటి? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.**




త్వరలో జరగనున్న పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, భద్రతా కారణాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తేదీలే కాదు, వేదికల విషయంలో కూడా ఈసారి అనూహ్య మార్పులు ఉండబోతున్నాయని ప్రచారం జరుగుతున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) తొలి మ్యాచ్ ఆడాల్సి ఉన్నా, చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ నిర్వహణపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది.

ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను బట్టి బీసీసీఐ ఐపీఎల్ పాక్షిక షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉందని అంటున్నారు. గతంలో ఐపీఎల్ 2026 గ్రాండ్ ఓపెనింగ్ మార్చి 26 అనుకున్నప్పటికీ, ఇప్పుడు రెండు రోజులు ఆలస్యంగా మార్చి 28న ప్రారంభం కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 31న జరగనుందని తెలుస్తుంది.

### ఆలస్యం ఎందుకు..

తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తేదీల ప్రకటన కోసం బీసీసీఐ వేచి చూస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఆయా తేదీల్లో మ్యాచ్‌లు నిర్వహించడం కష్టం కాబట్టి, ఎన్నికల షెడ్యూల్ వచ్చాకే పూర్తి ఐపీఎల్ షెడ్యూల్ ఖరారవుతుందని సమాచారం. అలాగే మార్చి 8న ముగిసే టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత స్టేడియాలను ఐపీఎల్ కోసం సిద్ధం చేయడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఈ ఐపీఎల్ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో భద్రతా కారణాల దృష్ట్యా ఇంకా అనుమతులు రాలేదు. ఒకవేళ అక్కడ సాధ్యం కాకపోతే, నవీ ముంబై, రాయ్‌పూర్ లేదా పూణేలలో ఏదో ఒక స్టేడియంలో తొలి మ్యాచ్ జరిగే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తానికి ఈ ఏడాది ఐపీఎల్ అనుకున్న టైంలో రావచ్చని చెబుతున్నారు.

# 2016 రిపీట్ పక్కా.. భారత్‌ను చిత్తు చేస్తాం..

## టీమిండియాకు వెస్టిండీస్ కోచ్ సవాల్!

**కోల్‌కతా :** నేడు కీలక మ్యాచ్ జరగనుంది. భారత్-వెస్టిండీస్ మధ్య కీలక పోరు జరగనుంది. ఈ మ్యాచ్‌లో సింపుల్ నినాదం ఒక్కటే.. గెలిచిన జట్టు సెమీస్‌కు, ఓడిన జట్టుకు ఇంటికి.. ఇది మాత్రం ఫిక్స్. కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో జరగబోయే మ్యాచ్ కోసం కోట్లాది మంది ఎదురు చూస్తున్నారు. స్టేడియంలో 80 వేల మందికి పైగా ప్రేక్షకులు, బయట 140 కోట్ల ప్రజల ఆశలు ఈ మ్యాచ్‌పైనే ఉన్నాయి. ప్లేయర్స్‌పై ఒత్తిడి సైతం బాగానే ఉంది. ఈ తరుణంలో వెస్టిండీస్ కోచ్ మాత్రం చాలా కూల్‌గా కనిపిస్తున్నారు. ఆయన భారత్‌కు సవాళ్లు సైతం విసురుతున్నారు. "వరల్డ్ కప్ గెలవాలంటే ఎప్పుడో ఒకప్పుడు భారత్‌ను ఓడించాల్సిందే. ఆ రోజు రేపే" అని వెస్టిండీస్ కోచ్ డారెన్ సామీ అన్నారు. 2016 జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో భారత నేలపైనే విండీస్ సంచలనం సృష్టించింది. అదే ఊపును ఈ సారి సైతం తేవాలని చూస్తున్నారు. "ఇది డేవిడ్ వర్సెస్ గోలియత్ లా అనిపించవచ్చు. కానీ 2016లో డేవిడ్ గెలిచాడు. అదే సందేశం నా బాయ్స్‌కు ఇస్తున్నాను" అని సామీ నవ్వుతూ చెప్పారు. 2016 టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించి, భారత్‌ను టోర్నీ నుంచి నిష్క్రమింపజేసింది. ఈ మ్యాచ్‌ను ఉద్దేశించి సామీ ఈ వ్యాఖ్యలు చేశారు. సాధారణంగా వెస్టిండీస్ అందరికీ రెండో ఫేవరెట్ టీమ్.




కానీ ఈ మ్యాచ్‌లో భారత్‌కు శత్రువులుగా మారుతున్నారు. దక్షిణాఫ్రికా చేతిలో ఓటమి వచ్చినా సామీ ఆందోళన చెందడం లేదు. "ఒక ఓటమి మీ జట్టును నిర్వచించదు. భారత్ కూడా ఓటమి తర్వాత బలంగా తిరిగి వచ్చింది. ఇప్పుడు మేము స్పందించాలి. ఇది వర్చువల్ క్వార్టర్ ఫైనల్. అమలు ముఖ్యం," అని అన్నారు. జట్టులో మార్పులపై ఎలాంటి సంకేతాలు ఇవ్వలేదు. "నా సైనికులందరూ యుద్ధానికి సిద్ధంగా ఉన్నారు. టాస్ సమయంలో జట్టు తెలుస్తుంది. నా వద్ద 11 మంది డేంజర్ ఆటగాళ్లు ఉన్నారు. మేము ముందే అన్నీ ప్లాన్ చేసుకున్నాం" అంటూ చిరునవ్వు చిందించారు. గత మ్యాచ్‌లో 83/7 స్థితిలోనూ 177 వరకు చేరిన జట్టు పోరాటస్ఫూర్తిని ప్రశంసించారు. "83 పరుగలకే ఏడు వికెట్లు కోల్పోతామని అనుకోలేదు. కానీ ఆ పార్టనర్‌షిప్ క్యారెక్టర్ చూపించింది" అని చెప్పారు. అదే ధైర్యం మళ్లీ కావాలని కోరారు. గెలిస్తే భారీ సెలబ్రేషన్ ఉంటుంది. 10 ఏళ్లుగా సెమీఫైనల్‌కు చేరలేదు. ఈసారి మైదానంపైనే డ్యాన్స్ చేయాలని ఆశిస్తున్నామని హాస్యంగా చెప్పారు.




# హుషారు పిట్టలు నుంచి మంగళస్నానం పాట విడుదల

అన్షు, వాసవి గణేలిషన్ జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'హుషారు పిట్టలు'. పద్మ అమ్మ, బీవీజీ స్టూడియోస్ సమర్పణలో రుద్ర క్రాంతి పిక్చర్స్ పతాకంపై వెంకట్ యాదవ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి బిక్షు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థలు ఏషియన్ సురేష్ ఫిల్మ్స్ విడుదల చేస్తుండటంతో ట్రేడ్ వర్గాల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కు భారీ స్పందన రాగా, తాజాగా ఈ చిత్రం నుంచి 'మంగళస్నానం' అనే హార్ట్ టచింగ్ ఎమోషనల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. పాట ఒక తండ్రి తన కూతురిని ఎంత అల్లారుముద్దుగా పెంచుకుంటారో, ఆమెపై ఎంతటి ప్రాణాన్ని పెట్టుకుంటారో అద్భుతంగా ఆవిష్కరించింది. తండ్రీకూతుళ్ల మధ్య ఉండే విడదీ-యలేని అనుబంధానికి ఈ గీతం అద్దం పడుతోంది. ఎస్.ఎస్. చిరంజన్ హృద్యమైన సాహిత్యం అందించగా, యోగి సురేష్ మరియు విహా తమ గాత్రంతో ప్రాణం పోశారు. చరణ్ అర్జున్ అందించిన సంగీతం ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. పాట విడుదల సందర్భంగా దర్శకుడు బిక్షు మాట్లాడుతూ.. 'తండ్రీకూతుళ్ల మధ్య ఉండే స్వచ్ఛమైన ప్రేమను ఈ పాటలో చూపించాం. ఈ సినిమా కేవలం యువతకే కాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన ఒక చక్కని కుటుంబ కథా చిత్రం. నా నిజ జీవితంలో నేను చూసిన యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాను రూపొందించాను. యువతకు కావాల్సిన హుషారును ఇస్తూనే, ఒక సరికొత్త థ్రిల్‌ను ఈ సినిమా పంచుతుంది' అని తెలిపారు. నిర్మాత వెంకట్ యాదవ్ మాట్లాడుతూ.. 'సినిమా ప్రథమార్థం అంతా యూత్‌ఫుల్ కంటెంట్‌తో ఎంటర్టైన్ చేస్తే, ద్వితీయార్థంలో ఒక మెచ్యూర్డ్ పాయింట్ ఉంటుంది. సమాజంలో బాధ్యతాయుతమైన విషయాన్ని వినోదాత్మకంగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రతి ఒక్కరూ ఈ సినిమా చూశాక ఒక బాధ్యతను గుర్తిస్తారు. నటీనటులందరూ చాలా సహజంగా నటించారు. కచ్చితంగా ఇది పెద్ద విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది' అని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో అన్షు, వాసవి గణేలిషన్‌లతో పాటు గోవర్ధన్, సునీత్ మనోహర్, రమేష్, బలగం బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




## స్పిరిట్ నుంచి వివేక్ ఒబెరాయ్ లుక్ విడుదల

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హై రేంజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్'పై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల చేసిన విలన్ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా నటిస్తున్న సంగతి తెలిసిందే. 'వన్ బ్యాడ్ హ్యాబిట్ ఇన్ స్పిరిట్ మోడ్' అనే ట్యాగ్‌తో విడుదల చేసిన పోస్టర్‌లో వివేక్ ఒబెరాయ్ నోట్లో సిగార్‌తో పవర్‌ఫుల్ యాక్షన్ లుక్‌లో కనిపించారు. పోస్టర్‌ను బట్టి ఆయన ఓ డాన్ పాత్రలో కనిపించనున్నట్లు అర్థమవుతోంది. అయితే అదే పోస్టర్‌లో వివేక్ పక్కన కనిపించిన యువతి ఎవరు? అనే చర్చ సోషల్ మీడియాలో మొదలైంది. ఆమె పేరు ఐశ్వర్య దేశాయ్. యూనివర్సిటీ ఆఫ్ మేరీల్యాండ్ నుంచి మార్కెటింగ్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఇండో-అమెరికన్ నటి. బాలీవుడ్ చిత్రం 'గల్లీ బాయ్'లో నటించిన ఆమె, 'ర్యాట్ ఇన్ ద కిచెన్' అనే షార్ట్ ఫిల్మ్‌తో మంచి గుర్తింపు పొందారు. ఆ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా అవార్డు కూడా అందుకున్నారు. ఇప్పుడు 'స్పిరిట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు. పోస్టర్‌లో వివేక్‌తో కలిసి కనిపించడం వల్ల సినిమాలో ఆమెకు కీలక పాత్ర ఉన్నట్టు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క పోస్టర్‌తోనే ఆమెకు మంచి క్రేజ్ వచ్చింది. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి హీరోయి-న్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, లుక్స్ ప్రేక్షకుల్లో గూస్‌బంప్స్ తెప్పించాయి. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలకపాత్ర పోషిస్తుండగా, సీనియర్ నటి కాంచన కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ ఇప్పటివరకు చూడని విధంగా ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో పాటు పోలీస్ డ్రామా ఎలిమెంట్స్ కూడా ఉండనున్నట్లు టీజర్ సూచిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషలతో పాటు చైనీస్, కొరియన్ సహా పలు విదేశీ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 5న విడుదల కానుంది.

## దురంధర్ పార్ట్2 విడుదలకు సిద్ధం

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివేంజ్' విడుదలకు సిద్ధమవుతోంది. అయితే ఈ సినిమా రన్ టైమ్ వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సినిమా నిడివి 220 నిమిషాలుగా ఉన్నట్లు సమాచారం. అంటే ఈ చిత్రం దాదాపు 3 గంటల 40 నిమిషాల సుదీర్ఘ రన్ టైమ్‌తో ప్రేక్షకులను అలరించబోతుంది. మొదటి భాగం 3 గంటల 34 నిమిషాలు తో పోలిస్తే ఇది 6 నిమిషాలు ఎక్కువ ఉన్నప్పటికీ, ప్రస్తుత కాలంలో అత్యంత సుదీర్ఘమైన నిడివి కలిగిన చిత్రాల జాబితాలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ చిత్ర కథాంశం విషయానికి వస్తే, మొదటి భాగంలో గ్యాంగ్‌స్టర్ రెహ్మాన్ డకైట్‌ను అంతం చేసిన తర్వాత, హమ్జా అలీ మజారీ పాత్రలో రణవీర్ సింగ్ తన తదుపరి లక్ష్యమైన ఐఎస్ఐ వ్యూహకర్త 'బడే సాబ్' (మేజర్ ఇక్బాల్)ను ఎలా ఎదుర్కొన్నాడు అనే ఉత్కంఠభరితమైన అంశాలతో ఈ సీక్వెల్ సాగనుంది. రణవీర్ సింగ్‌తో పాటు ఈ చిత్రంలో సంజయ్ దత్, ఆర్. మాధవన్, అక్షయ్ ఖన్నా మరియు అర్జున్ రాంపాల్ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, సారా అర్జున్ కథానాయికగా నటించింది. ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. అదే రోజున కన్నడ స్టార్ యాష్ నటిస్తున్న 'టాక్సిక్' కూడా విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ రెండు భారీ చిత్రాల మధ్య గట్టి పోటీ నెలకొననుంది.







## విష్ణు విన్యాసం మూవీ లీక్

### అందుకే త్వరగా విడుదల చేశాం

'విష్ణు విన్యాసం' మూవీ లీక్ అవడం వల్ల చాలా విషయాలు జరిగాయని అందుకే వారం గ్యాప్‌తో తన రెండు సినిమాలు విడుదల చేయాల్సి వచ్చిందని శ్రీవిష్ణు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీవిష్ణు మాట్లాడారు. 'సినిమా లీక్ అవడం వల్ల షూటింగ్ హడావుడిగా అయిందన్నారు. స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా' అని అడగ్గా, 20 రోజుల పనిని ఏడు రోజుల్లో రాత్రి, పగలూ విరామం లేకుండా చేయాల్సి వచ్చింది. టీమ్ అంతా సహకారం అందించారు. అలా చేస్తేనే ఈ టైమ్‌కు రాగలిగాం. పూర్తి ప్లానింగ్ లేకుండా ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాల్సి వచ్చింది. దానివల్లే రెండు సినిమాలు ఒకదాని తర్వాత ఒకటి వచ్చాయి. చెన్నై నుంచి ఈ సినిమాను లీక్ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశాం. దీనిపై కేసు నడుస్తోంది. మా నిర్మాతని బ్లాక్ మెయిల్ చేశారు. ఆయనను బెదిరిస్తూ వాళ్లు పెట్టిన సందేశాలు, ఛాంబర్‌కు మేము చేసిన ఫిర్యాదులు అన్నీ మా దగ్గర ఉన్నాయి. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు రాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాలి. ప్రతి రీల్‌కు నిర్మాతను బ్లాక్ మెయిల్ చేశారు. విడుదల ముందురోజు వరకూ ఇదంతా జరిగింది. ఆ విషయంలో నిర్మాత చాలా ఇబ్బందిపడ్డారు. అలాగని మమ్మల్ని ఆందోళనకు గురి చేయలేదు' అని శ్రీవిష్ణు తెలిపారు. నిర్మాత సుమంత్ నాయుడు మాట్లాడుతూ.. 'వరుసగా ఈ సినిమాకు సంబంధించిన వీడియోలను నాకు పంపారు. ఆ సందేశాలు చూడగానే నా భవిష్యత్ కళ్ల ముందు కనపడింది. మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు వెళ్లిపోయాయి. మాకు సినిమా క్లిప్‌లను పంపిన నెంబర్‌ను ట్రేస్ చేశాం. ఆ తర్వాత ఛాంబర్‌లో ఫిర్యాదు చేశాం. చాలా మానసిక క్షోభ అనుభవించాం. పరిస్థితి అదుపు తప్పడంతోనే మిగిలిన షూటింగ్ వేగంగా పూర్తి చేసి, ఈ సినిమాను తీసుకురావాల్సి వచ్చింది. అంతేకానీ, 'మృత్యుంజయ్' మూవీకి పోటీగా దీన్ని విడుదల చేయాలన్న ఉద్దేశం మాకు లేదు. ఆ చిత్ర నిర్మాత పరిస్థితిని అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా అని అన్నారు.

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 9666052221

# మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సాత ప్రవీణ్ కుమార్, భాస్కర్ రెడ్డి.



**నేటి సాక్షి , శంకర్ పల్లి,( సుధాకర్ గౌడ్):** శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా శనివారం ఏఎంసీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, ఎర్వగూడ గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి నూతన డైరెక్టర్లను ఘనంగా శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, కౌన్సిలర్లు, డైరెక్టర్లు ఉన్నారు.

# అవ్వతాతల కళ్ళల్లో ఆనందాన్ని నింపే ఎన్టీఆర్ భరోసా

### పెన్షన్ నారా చంద్రబాబు నాయుడు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం గెడ్డంవారిపల్లి పంచాయతీ బత్తలాపురం ,కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి ,నారా చంద్రబాబు నాయుడు చర్యలు. తీసుకొంటున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి ,అన్నారు మండలంలోని గడ్డంవారిపల్లి పంచాయతీలోని గ్రామాల్లో ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి ,నుంచి కనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఒకరోజు ముందుగానే అందించడం కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు అనంతరం కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు

# డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయం

### రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు కిట్లు పంపిణీ : హమీద్ షేక్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణానికి చెందిన ప్రఖ్యాత చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు అద్వితీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. పలు ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లుపంపిణీ చేసేందుకు డాక్టర్ ముస్తాక్ అహ్మద్ ముందుకొచ్చారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో హమీద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పవిత్ర రంజాన్ మాసంలో మానవతా దృక్పథంతో పలు ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏడాది రంజాన్ కిట్లను అందజేసిన డాక్టర్ ముస్తాక్ అహ్మద్ సేవలు స్ఫూర్తిదాయకమని హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ ఉపవాస దీక్షలను ముస్లిం సోదరసోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకొవాలని, ప్రతీ ఒక్కరిపై అల్లా అనుగ్రహం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసూద్, ముజీబ్ రెహ్మాన్, నజీర్, బాబా, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా నూతన పెన్షన్లను పంపిణీ

### వేంపెంట గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ



**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా స్పౌస్ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో అధికారికంగా గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, గ్రామ టిడిపి నాయకుడు సింగిల్ విండో చైర్మన్ జె.వి.లక్ష్మీకాంత రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ ఎస్.ఆది రెడ్డి, వార్డు మెంబర్ యన్.జోసఫ్, గ్రామపంచాయతీ కార్యదర్శి పుల్లయ్య, సచివాలయ సిబ్బంది, డి.లక్ష్మి రెడ్డి లతో కలిసి నూతన పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.

# మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం





- బంటుపేట మాల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో గౌరవం
- కాలనీ సమస్యల పరిష్కారంపై హామీ

**నేటి సాక్షి - మెట్ పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలో బంటుపేట మాల సంఘం, బంటుపేట యువసేన ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి'ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంటుపేట కాలనీలో ఉన్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. బంటుపేట యువసేన అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ చైర్మన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి గౌరవించారు. కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా బంటు పేట కాలనీలో త్రాగునీటి సరఫరా, సీసీ రోడ్లు, మురికి కాలువల సమస్యలను వివరించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి స్పందిస్తూ వార్డు సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కారం చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఇదే తరుణంలో 26, 19వ వార్డు కౌన్సిలర్లు బొడ్ల రమేష్, బొడ్ల ఆనంద్, మైలారపు రామును కూడా శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కారం నరేష్, బోలుమల్ల సుమన్, సోగల మల్లేష్, జంగం విజయ్, కంబ అశోక్, దోగేరి హైందవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కృపకు పాత్రులు కావాలి





- అన్నదాన సేవలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ బి. సత్యప్రసాద్
- బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**నేటి సాక్షి - ధర్మపురి,( రాధారపు నర్సయ్య ):** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దైవ ప్రసాదాన్ని స్వీకరించి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని పేర్కొన్నారు. భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. అన్నదాన ప్రదేశంలో పరిశుభ్రత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.ప్రత్యేకంగా తాగునీరు, కూర్చునే సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. అన్నదాన సేవలో పాల్గొంటున్న వాలంటీర్లను అభినందించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లను మంత్రి సమీక్షించారు. వైద్య శిబిరాలు, పారిశుధ్య చర్యలు సమర్థవంతంగా కొనసాగాలని అధికారులను కోరారు. భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.భక్తులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని, అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా పరిపాలన యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని తెలిపారు. జిల్లాలో ధర్మపురి క్షేత్రం ఆధ్యాత్మికంగా ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు. బ్రహ్మోత్సవాలు శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. భక్తులు సంయమనం పాటించి స్వామి వారిని దర్శించుకుని అనంతరం అన్నప్రసాదం స్వీకరించాలని, వాలంటీర్లు మరియు ఆలయ సిబ్బందికి సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు కేటాయించిన శాఖల వారిగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున హాజరై అన్నదాన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, దేవస్థాన కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు, మున్సిపల్ కమిషనర్, దేవస్థాన ఈవో, తహసీల్దార్లు, ఎంపిడివోలు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో భారీ అగ్నిప్రమాదం

## హాజీపూర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు





- ఎలాంటి ప్రాణనష్టం లేదు - ఆస్తి నష్టం అంచనా వేస్తున్న అధికారులు

**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా నివాస గృహంలో మంటలు చెలరేగి ఇంటి సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. అయితే అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. హాజీపూర్‌కు చెందిన ఎండీ రజియుద్దీన్ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. తెల్లవారుజామున ఒక్కసారిగా మంటలు ఎగసిపడడంతో ఇంటి సభ్యులు బయటకు పరుగులు తీశారు. కాసేపట్లోనే మంటలు ఇంటి గదుల వరకు వ్యాపించాయి. ఈ ఘటనలో ఇంట్లో ఉన్న రెండు ఏసీలు, రెండు ఫ్రిజ్‌లు, వంట సామగ్రి సహా పలు గృహోపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.మంటలను గమనించిన స్థానికులు వెంటనే అప్రమత్తమై సహాయ చర్యలు చేపట్టారు. సమీప ప్రాంతాల నుంచి నీరు తెచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దీంతో మంటలు మరింత వ్యాపించకుండా నివారించగలిగారు.ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. సమాచారం అందుకున్న అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. జరిగిన ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నారు.

# అక్రమ కేసులు రాజకీయ కుట్రలే

**నేటి సాక్షి గజ్వేల్ :** లిక్కర్ కుంభకోణం కేసులో నిర్దోషిగా బయటపడిన కల్వకుంట్ల కవితను రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి ముదిరాజ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమ కేసులతో కవితను రాజకీయంగా అణగదొక్కాలని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, చివరకు న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.

తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలిగా కవిత సామాజిక న్యాయం కోసం చేస్తున్న పోరాటం మరింత ఉత్సాహంతో కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై సంస్థ మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత జాగృతి శ్రేణులపై ఉందన్నారు. అలాగే అహంకార ధోరణితో ముందుకు సాగుతున్న భారత రాష్ట్ర సమితికు, అక్రమంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసులు నమోదు చేయించిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పే దిశగా ఉద్యమాలు సాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతి సంస్థను గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని, ముఖ్యంగా బీసీలకు వివిధ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా కట్టుబడి పనిచేయాలని యాదగిరి ముదిరాజ్ పిలుపునిచ్చారు. జాగృతి శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి సామాజిక న్యాయం సాధనకు కృషి చేయాలని ఆయన సూచించారు.



# మెట్‌పల్లి మేరు సంఘ ఆధ్వర్యంలో టైలర్స్ డే





- శంకర్ దాసమయ్యకు నివాళి - మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి
- సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం

**నేటి సాక్షి, మెట్‌పల్లి,( రాధారపు నర్సయ్య ):** మెట్‌పల్లి పట్టణంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ దాసమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఓంకారి నవీన్ కుమార్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మేరు సంఘ సభ్యులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మేరు మహిళా సంఘం సభ్యులు కూడా వారిని గౌరవించి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం తరపున నేతలు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ టైలర్ డే సందర్భంగా మేరు సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. మన పూర్వీకుల కాలం నుంచి వస్త్రాలపై వివిధ రకాల డిజైన్లు కుట్టి అందం తీసుకువచ్చిన మేరు కులస్తుల కృషి ప్రశంసనీయమన్నారు. రకరకాల డిజైన్లతో బట్టలను అందంగా తీర్చిదిద్దే మేరు వృత్తిదారులు సమాజానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. మేరు సంఘ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మెట్‌పల్లి పట్టణం మాత్రమే కాకుండా ఇతర మండలాలు, జిల్లా కేంద్ర స్థాయిలో కూడా అవసరమైన పనులను చేయిస్తామని తెలిపారు. బీసీ డి నుండి బీసీఏలోకి మార్పు కోసం జరిగిన ఉద్యమాల్లో మేరు సంఘం పాల్గొన్న త్యాగాలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో అన్ని కులాలు సమానమని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ సభ్యులు, మహిళా సంఘం ప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ఇతర కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్‌లు.. బోటింగ్.. భక్తుల సౌకర్యాలు కల్పించాలి

## మంత్రి దృష్టికి ఎమ్మెల్యే డా. సంజయ్ సూచనలు



**నేటి సాక్షి - కోరుట్ల,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో 2027 గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించబడింది. రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్,జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని తగిన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించారు. త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, విశ్రాంతి మండపాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు సమర్థమైన ప్రణాళిక రూపొందించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్ఠం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ, కోమటికొండపూర్, ఎర్దండి ప్రాంతాల్లో గోదావరి బ్యాక్వాటర్ ఉన్నందున భక్తుల సౌకర్యార్థం అక్కడ బోటింగ్ సదుపాయాలు కల్పించాలని కోరారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు సురక్షితంగా బోటింగ్ అవకాశాలు ఉండేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం శ్రీరాంపూర్, కొత్త దామ్రాజ్‌పల్లి, పాత దామ్రాజ్‌పల్లి, వాల్గొండ, గొర్రెపెల్లి, వి.వి.రావుపేటతో పాటు ఇబ్రహీంపట్నం మండలంలోని కోమటికొండాపూర్, ఎర్దండి తదితర ప్రాంతాల్లో ప్రత్యేక పుష్కర ఘాట్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఘాట్‌ల వద్ద పార్కింగ్ స్థలాలు, రహదారి సదుపాయాలు, శానిటేషన్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వాల్గొండ గ్రామంలోని దేవాలయ ప్రాంతంలో భోజనశాల ఏర్పాటు చేసి, ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే ఓబులాపూర్ గ్రామంలోని మల్లన్న స్వామి దేవాలయం, లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయాల సమీపంలో ప్రత్యేక పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని కోరారు. మొగిలిపేట గ్రామంలోని బండరేవు ప్రాంతంలో కూడా ఒక పుష్కరఘాట్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని మంత్రి సూచించారు.

# కోటూరులో ఘనంగా సైన్స్ దినోత్సవం





**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం ఎంపీ యుపిఎస్ కోటూరు పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులు గౌరవనీయులు కేశవరెడ్డి సార్ గారు మరియు తిరుమలమ్మ మేడం గారి ఆదేశానుసారం ఈరోజు ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు సిఆర్సి పరిధిలో నిర్వహించిన విజ్ఞాన మేళాలో కోటూరు విద్యార్థులు తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి 11 బహుమతులు గాను ఆరు బహుమతులు గెలుచుకోవడం అభినందనీయమని తెలియజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్లాపురం మురళి ప్రసంగిస్తూ ఫిబ్రవరి 28న భారతదేశంలో ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని (National Science Day) జరుపుకుంటారు. భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటాము సైన్స్ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ముఖ్యంగా విద్యార్థులలో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల అవగాహన మరియు తార్కిక ఆలోచనను పెంపొందించడం, సైన్స్ & టెక్నాలజీలో జరుగుతున్న కొత్త ఆవిష్కరణలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. అని తెలియజేశారు సైన్స్ ఉపాధ్యాయులు తేజస్విని మేడం గారు మరియు రమణ సారు గారు ప్రసంగిస్తూ ఫిబ్రవరి 28, 1928న సర్ సి.వి. రామన్ కాంతి పరిక్షేపణం (Scattering of Ligh) పై తన పరిశోధనను ప్రకటించారు. ఈ అద్భుతమైన ఆవిష్కరణకు గాను 1930లో సి.వి. రామన్ భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు అని తెలియజేశారు 1986లో భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించింది, 1987లో ఈ దినోత్సవాణ్ణి మొదటిసారిగా జరుపుకోవడం ప్రారంభించారు. అని తెలియజేశారు 2026 ఫిబ్రవరి 28న "సైన్స్‌లో మహిళలు: వికసిత్ భారత్‌ను ఉత్ప్రేరకపరచడం" అనే థీమ్ తో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు అని బాబు రమేష్ సార్ తెలియజేశారు పాఠశాల స్థాయిలో కూడా విజ్ఞానమేలాను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి శివకుమార్ రమణమ్మ షాహిన్ ఉషశ్రీ

# శంకర్‌పల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు.



- ప్రపంచ వ్యాప్తంగా ట్రైలర్స్ డే వేడుకలు..
- కాళికామాత ఆలయం వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు..

**నేటి సాక్షి, శంకర్‌పల్లి:.(సుధాకర్ గౌడ్):** శంకర్‌పల్లి మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలంకోటి శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ వార్డులో గల కాళి కామాత ఆలయంలో టైలరింగ్ సభ్యులంతా అమ్మ వారికి ఆలయ ప్రధాన అర్చకులు నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రధాన చౌరస్తాలో బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకు ని, ప్రపంచ వ్యాప్తంగా ట్రైలర్స్ డే ను జరుపుకుంటారని, టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మ గౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు. ఎంతోమంది నిరుద్యోగులకు, గృహిణులకు ఉపాధి కల్పించే వృత్తి టైలరింగ్ అన్నారు. కుటుంబ పోషణలో మన వంతుగా చేయూతనందిస్తూ, కుటుంబానికి ఆసరాగా నిలుస్తూ, టైలరింగ్ చేసే ప్రతి ఒక్కరు వృత్తి పరంగా మరింత అభివృద్ధి చెందే విదంగా ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందాలని కోరారు. ఈ సందర్భంగా మండల, మున్సిపల్ టైలరింగ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు జగన్, శివకుమార్, సతీష్, దేవరాజ్, యాదయ్య, బిక్షపతి, రాజు, శ్రీనివాస్, ప్రభు, వెంకట్రావు, మహేష్ కుమార్, రమేష్ కుమార్, సురేష్ కుమార్, పద్మయ్య, రాములు, రవి, ఆరిఫ్, సాదత్, టవర్ సతీష్, శంకర్, శ్రీను, ప్రసాద్, శ్రీరామ్, మదన్, అంజత్, చాంద్ పాషా, శేఖర్, మల్లేష్, గోపాల్, అల్తాఫ్ ఉన్నారు.

# కరెంటు మీటర్ రీడర్స్ 30 రోజుల పని దినం కల్పించాలి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్స్ పీస్ వర్కర్స్ యూనియన్ కార్మికులు వారి సమస్యల గురించి విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్, రాష్ట్ర నాయకులకు వారి సమస్యలపై శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రాచకొండ వెంకన్న, సీతారాములు మాట్లాడుతూ, రాష్ట్రంలో మీటర్ రీడర్స్ గా గత 15 సం. పై నుండి విద్యుత్ శాఖలో మీటర్ రీడింగ్ తీసుకుంటూ లైన్మెన్ ల కింద పనులు చేసుకుంటూ ప్రాణాలు పణంగా పెట్టి స్తంభాలు ఎక్కి పూర్తి బాధ్యతతో పనులు చేస్తున్నారని, విద్యుత్తు యజమాన్యం వీరిని గుర్తించి, మీటర్ రీడింగ్ తోపాటు మిగతా 15 రోజులు 30 రోజులు పని దినాలు కల్పించాలని, వారి యొక్క కోరిక న్యాయమైనదని, మీటర్ రీడర్స్ వారు రెండవ తారీకు నుండి కరెంటు మీటర్ల రీడింగ్ లు తీయడం బందు చేస్తూ, హైదరాబాదులో ధర్నా చౌక్ దగ్గర ధర్నాకు పాల్పడుతున్న కార్మికులకు వెంటనే విద్యుత్‌శాఖ యజమాన్యం వారు వెంటనే మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులను పిలిపించి వారికి సంబంధించిన న్యాయపరమైన విధులను అప్పగించాలని, విద్యుత్ బిసి సంక్షేమ సంఘం నాయకులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో విద్యుత్ బిసి సంఘ నాయకులు కోచం మారయ్య, కోటేశ్వరరావు, విద్యుత్ శాఖ మీటర్ రీడర్స్ యూనియన్స్ నాయకులు మునీర్, శ్రీకాంత్, సైదా, అజయ్ నాయక్, మనసురాలి, కోటేష్, నాగార్జున, కరుణాకర్ రెడ్డి, శ్రీను, వినోద్ కుమార్, రాము, మహేష్, నాగరాజు, ప్రశాంతు, శశిధర్, మేష నాయక్, మల్లేష్, కొంపెల్లి సైదులు తదితరులు ఉన్నారు.

# వర్డ్, డీడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం





**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని శాంతి నగర్ లో ఉన్న వర్డ్ & డీడ్ ప్రైమరీ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ ఫ్రూట్ ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి కలీమ్ మాట్లాడుతూ, విద్యార్థుల. వివిధ రకాల పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పు దినుసులు, పాల ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్, జంక్ ఫుడ్స్, వివిధ రకాల నమూనాలు, ప్రయోగాలతో కూడిన ఆకృతులను ప్రదర్శించి, తమ నైపుణ్యాలను పెంపొందించుకున్నారని అన్నారు. అనంతరంప్రతిభ చూపిన సైన్స్ ప్రాజెక్టులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాబీబా, అన్నపూర్ణ, నస్రీన్,ఆసియా, నిఖిత, ఫర్జానా, సుమలత, రిజ్వానా, నాజియా, కరుణ, షబాన, శిల్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జప్తి లింగారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నర్సింలు):** తొగుట మండలంలోని జెప్తి లింగారెడ్డిపల్లె గ్రామంలో యెన్నం నాగవ్వ కిష్టారెడ్డి నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో లిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నాగవ్వ కిష్టారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మిఠాయిలు పంచుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ నాడు నేడు పేదవాడికి ఇళ్లు అందించడమే మా ప్రజా పాలన లక్ష్యం అని విడతలవారీగా నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవాడు లేకుండా చూడటమే నా కర్తవ్యం అని అన్నారు తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,-ూవీజ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, గౌరవ సర్పంచ్లు కనకయ్య, పాగల శోభా కొండల్ రెడ్డి,గొడుగు జయమ్మ నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రవీణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బిక్షపతి,చందా సత్తయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,పంది రాజు, బండారు రమేష్ గౌడ్,మహ్మద్ షఫీ,స్వామి గౌడ్,చందా రవి,బాలరాజు,తిరుమలూ ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుపడితే చర్యలు తప్పవు



**నేటి సాక్షి చిలుకూరు, (మొక్క వెంకన్న గౌడ్):** మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని చిలుకూరు ఎస్సై హనుమాన్ నాయక్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రం వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారణంలేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్స హించవద్దని, దానితో వారు తెలిసి తెలియని డ్రైవింగ్‌తో ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. మైనర్స్ డ్రైవింగ్ చేయడం వలన ఎన్నో ప్రాంతాల్లో అనేక ప్రాణాలు పోయాయనీ ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు అవుతాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండాని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందన్నారు. పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరనిలోటు అన్నారు. మైనర్ డ్రైవింగ్ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలు

**నేటి సాక్షి-మేడిపల్లి:** మేడిపల్లి మండల కేంద్రం లోని శ్రీ కృష్ణవేణి టాలెంట్




స్కూల్ లో 15వ వార్షికోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా, వైభవంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ప్రక్కన గల పిఎన్ఆర్ గార్డెన్ లో పండుగ వాతావరణంలో మెరిసిపోయింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్, చైర్మన్ కుందారపు జితేందర్, డైరెక్టర్లు గ్యాద నాగరాజు, గంగాధర్, గ్రామ సర్పంచ్ మకిలి దాసు , ఉప సర్పంచ్ తోపారపు అర్జున్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాడ శ్రీధర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ కుందారపు జలంధర్, మేడిపల్లి మండల ప్రెస్ ప్రెసిడెంట్లు దయాకర్ , కిషోర్ , మండల విలేకరులు తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుందారపు మహేందర్, మాట్లాడుతూ, "శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గత 15 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోంది. భవిష్యత్తులో కూడా ఇదే లక్ష్యంతో ముందుకు సాగుతాము" అని తెలిపారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, దేశభక్తి గీతాలు, స్కిట్స్ తదితరాలతో అందరినీ అలరించారు. చిన్నారుల ప్రతిభను చూసి తల్లిదండ్రులు, ఆహ్వానితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలు విజయవంతంగా ముగియగా, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. 15 సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని స్మరించుకుంటూ పాఠశాల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందరూ ఆకాంక్షించారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం

**నేటి సాక్షి-మేడిపల్లి :** మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక జెడ్ పి హెచ్ఎస్



పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులలో దాగివున్న ప్రతిభాపాటవాలను వెలికి తీసి మన నిత్యజీవితంలో సైన్స్ ఏ విధంగా మానవ జీవితానికి ముడిపడి ఉందో సైన్స్ ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థులు దాదాపుగా 46 ప్రదర్శనలు ప్రదర్శించి వాటి యొక్క పనితీరు గురించి చెప్పిన విధానం చూపరులను ఆకట్టుకుంది. అలాగే సైన్స్ రంగంలో శాస్త్రవేత్తలు వారు చేసిన కృషి గురించి, వారు మన సమాజానికి సైన్స్ ఏ విధంగా ముడిపడి ఉందో ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మకిలి దాసు, మండల విద్యాధికారి ఆకుల నర్సయ్య ,ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, మాజీ ఉప సర్పంచ్ మధు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు , లక్ష్మణ్, స్వప్న ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ ఎస్ బాలికల పాఠశాలలో ఉచిత మెగామెడికల్ క్యాంపు

### ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య.





**నేటి సాక్షి వికారాబాద్ :** లయన్స్ క్లబ్బు వికారాబాద్ ఆధ్వర్యంలో 16 వ వార్డు జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏం ఈ ఓ రేణుకాదేవి, వార్డు కౌన్సిలర్ కడియాల వేణుగోపాల్, లయన్స్ క్లబ్ స్టేట్ చైర్మన్ శ్రీని సుందర్ రావు, డిస్టిక్ చైర్మన్ లవకుమార్, వికారాబాద్ ప్రెసిడెంట్ సాధు సత్య నంద్ మరియు క్లబ్ సభ్యులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది, విద్యార్థినులు, నాయకులు, తదితరులు. ఈసందర్భంగా గడ్డం అనన్య మాట్లాడుతూ.. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వికారాబాద్ లయన్స్ క్లబ్ సభ్యులకు నా అభినందనలు. అవసరమైన వారందరూ ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని నా విజ్ఞప్తి. పేదలకు సేవ చేయాలంటే డబ్బులు కాదు ముందుగా మంచి మనసు ఉండాలి. పేదలకు సేవ చేయాలనే తపన ఉన్న మా నాన్న , తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారిని చూసే నేను కూడా చిన్న వయసులోనే రాజకీయాల లోకి రావడం జరిగింది. మీ ఆశీర్వాదంతో 24 సంవత్సరాలకే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యాను. నాన్న గారిని ఆదర్శంగా తీసుకుని నా శక్తి మేరకు నేను కూడా పేదలకు సేవ చేస్తాను. ముఖ్యంగా బాలికలు, మహిళల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలకు ప్రాముఖ్యత ఇస్తాను. సామాజిక సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి,, నేను ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను, నా సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను. ఈసందర్భంగా పదవ తరగతి బాలికలకు ఎగ్జామ్ ప్యాడ్లు, జామెట్రీ బాక్స్, పెన్నులతో పాటుగా పాఠశాలకు స్పోర్ట్స్ కిట్ ను అందజేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2వ తేదీన వికారాబాద్ జిల్లా అనంతగిరికీ




- లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**నేటి సాక్షి వికారాబాద్:** వచ్చే నెల మార్చి 2వ తేదీన వికారాబాద్ జిల్లా అనంతగిరి లో గౌరవ లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతరనాయకులు పర్యటించనున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా శనివారం వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ఎస్పీ సుదీర్ఘంగా చర్చించారు. వివిఐపిల పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యున్నత స్థాయి భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా ఎస్పీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటీ) ద్వారా బందోబస్తుకు సంబంధించిన పూర్తి ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా హెలిప్యాడ్ వద్ద భద్రత, కాన్వాయ్ ప్రయాణించే రూట్ మ్యాప్, సభా ప్రాంగణం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పర్యటన సాగే మార్గాల్లో ముందస్తుగా తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పర్యటన ప్రశాంతంగా ముగిసేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఇట్టి సంధార్భంగా పోలీస్ అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, పరిగి డిఎస్పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఇంచార్జ్ డీఎస్పీ శ్రీనివాసులు,డిసిఆర్‌బి డిఎస్పి జానయ్య, ఏఆర్ డిఎస్పి వీరేష్, సీఐలు,ఆర్ఐ లు,ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు వీఐపీ సౌకర్యాలు

**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** 2027 గోదావరి పుష్కరాలపై మంత్రి అడ్లూరి సమీక్ష జగిత్యాల, ఫిబ్రవరి 28: 2027లో రానున్న గోదావరి పుష్కరాలకు వచ్చే సామాన్య భక్తులకు సైతం వీఐపీ స్థాయి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. 2015 పుష్కరాల్లో 1.50 కోట్ల మంది భక్తులు రాగా, 2027 నాటికి ఈ సంఖ్య 4 కోట్లకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేశారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలని మంత్రి ఆదేశించారు. జగిత్యాల జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం ప్రాథమికంగా 940 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారు. బాసరా నుండి భద్రాచలం వరకు పుష్కర ఘాట్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. సమీక్షా సమావేశానికి హాజరుకాని అధికారుల తీరుపై మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పనుల పురోగతిపై మరో 10 రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తామని వెల్లడించారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు కనురెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం కలగకూడదని, పారిశుధ్యం మరియు పార్కింగ్ విషయంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని మంత్రి




సూచించారు. గోదావరి తీరంలోని ఆలయాలను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ, జిల్లాలో గోదావరి ప్రవేశించే కోరుట్ల నియోజకవర్గంలో తగినన్ని ఘాట్లు నిర్మించాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, రోడ్ల విస్తరణ, లైటింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాలపై త్వరలోనే పూర్తిస్థాయి ప్రతిపాదనలు సమర్పిస్తామని తెలిపారు. భక్తుల భద్రత కోసం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. రాజా గౌడ్, వివిధ శాఖల అధికారులు మరియు ఈవై(E) కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా

### దీపక్ తివారి పదవీ బాధ్యతలు స్వీకరణ



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా నూతన జిల్లా కలెక్టర్‌గా దీపక్ తివారి, శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఐడీఓసి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తొలి సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాజేశ్వరి, ఎసి ఎల్ బి సుధీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,నూతన కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛా లు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది హాజరై నూతన కలెక్టర్‌కు అభినందనలు తెలియజేశారు.

అనంతరం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి , ఐఏఎస్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్‌గా పని చేసే అవకాశం లభించడం తనకు గౌరవంగా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు, లక్ష్యాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకత, విద్యా, వైద్యం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ వేగవంతమైన సేవలందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు . జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాల్లో సమగ్రంగా ముందుకు సాగాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. శాఖల వారీగా, మండలం వారీగా రివ్యూ చేస్తానని, మీరు చేపట్టే పనులు అభివృద్ధి ఫోటోలు పూర్తి వివరాల తో నోట్ సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, కాడ అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే...రేపటి శాస్త్రవేత్తలు : ఎమ్మెల్యే బిఎల్ఆర్





- సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిశోధనల ఆసక్తిని పెంచుతాయి
- పట్టణంలో వివిధ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలవుతారని, విద్యార్థుల్లో ప్రయోగలపట్ల చిన్ననాటి నుంచే ఆసక్తిని పెంచుతాయని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని రెడ్డి కాలనీలోని డౌహిల్ పాఠశాల మరియు క్రిష్ణ కాలనీలోని శ్రీ చైతన్య స్కూల్ లలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ లో కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు రూపొందించిన నమూనాలను, పరిశోధనలను చూసి, ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న తన ప్రసిద్ధ పరిశోధన "రామన్ ఎఫెక్ట్" కనుగొన్నందుకు గుర్తుగా, జాతీయ సైన్స్ దినోత్సవంగా ఎంచుకున్నారని,మానవాళి అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి విద్యార్థులు తమ పరిశోధనల ద్వారా పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, స్కూల్స్ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ నాయకులు దేశిది శేఖర్ రెడ్డి, కార్యకర్తలు, మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



- గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు - సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో వేగవంతం అవుతున్న పనులు

**నేటి సాక్షి గజ్వేల్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో సారిక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వీధి దీపాల మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో రెండు సార్లు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన కేసీఆర్ ఉన్నప్పటికీ మున్సిపాలిటీలో తగిన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు దయనీయ స్థితిలో ఉన్నాయని, ప్రజల మౌలిక వసతుల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఇంటికి రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఆసరా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొంటూ, అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వంటి చర్యలు ప్రజల జీవనోపాధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.

గజ్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరిన్ని మౌలిక వసతుల పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

- కార్యక్రమంలో పాల్గొన్న వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ

**నేటి సాక్షి, పాములపాడు:**పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పాల్గొని, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ లు అందజేయడం జరిగింది. మరియు వారి యోగక్షేమాలు కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామ సుబ్బమ్మ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని అన్నారు . అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000/- పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000/- రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000/- రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేపు మార్చి-1 వ తేదీ ఆదివారం కావడంతో



ఒకరోజు ముందే అంటే ఈరోజు ఫిబ్రవరి-28 వ తేదీననే పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, టేకూరి శ్రీనివాసులు, చిన్నస్వామి ఆచారి, వేమా రెడ్డి, రమేష్ రెడ్డి, గాండ్ల భూషణము, దార ప్రసన్న, హుస్సైనయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేట్ అంబులెన్స్‌లు.!




- రోగుల బంధువులపై అధిక ఛార్జీల భారం
  కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు
- అధికారులు అంబులెన్స్‌ల యాజామాన్యాలు కుమ్మక్కెయ్యరని ఆరోపణలు
- చర్యలు తీసుకుంటాం: సూపరింటెండెంట్ సాజిద్

**నేటి సాక్షి మెట్‌పల్లి,(రాధారపు నర్సయ్య)** మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ప్రైవేట్ అంబులెన్స్‌ల వాళ్లు చేస్తున్న అడ్డగోలు వసూళ్లు రోగుల బంధువులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులను ఇతర ఆసుపత్రులకు తరలించే సమయంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు అధిక మొత్తాలు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలోనే నిలబడి ఉన్న ప్రైవేట్ అంబులెన్స్ సిబ్బంది, ప్రభుత్వ అంబులెన్స్ సేవలను ఉపయోగించనివ్వకుండా ఒత్తిడి తెస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. అత్యవసర పరిస్థితిని ఆసరాగా చేసుకుని తక్కువ దూరానికే వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఇది మరింత భారంగా మారుతోందని రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్ స్పందిస్తూ, అధికారికంగా ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేకుండా ఆసుపత్రి ఆవరణలో ప్రైవేట్ అంబులెన్స్‌లు నిలుపుదల చేయడం సరికాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.రోగుల బంధువులు మాత్రం తక్షణ చర్యలు తీసుకుని, అత్యవసర సమయంలో ప్రభుత్వ అంబులెన్స్ సేవలను సక్రమంగా అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు. అధికారుల జోక్యంతో పరిస్థితిని నియంత్రించి, అడ్డగోలు వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పదవి విరమణ

### పొందిన ఎంపీడీవోకు ఘన సన్మానం..



**నేటి సాక్షి చిలుకూరు.(మొక్క వెంకన్న గౌడ్ ):** చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో పదవి విరమణ మన పొందిన ఎంపీడీవోను ఘనంగా సన్మానిస్తున్న అధికారులు సిబ్బంది. చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పనిచేస్తున్న పదవి విరమణ పొంది గిరిబాబును శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిలో తనవంతు కృషి చేసిన గిరిబాబు సేవలు మరువలేని అని అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధ్రువకుమార్ ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు మండల. సర్పంచులు అధికారులు. మాజీ ప్రజాప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించాలి




**నేటిసాక్షి, నల్లగొండ :** కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతంతో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్లగొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని, అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి పైపులను మట్టితో పూడ్చిన ఇసుక మాఫియా ..

### ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం చొక్కారావుపల్లె బిక్క వాగు బ్రిడ్జి వద్ద శుక్రవారం ఇసుక మాఫియా బ్రిడ్జి కింది నుండి వెళ్లే పైపులకు అడ్డంగా మట్టి పోసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న చోక్కరావుపల్లె గ్రామా సర్పంచ్ గోపాల్ రెడ్డి తో పాటు గ్రామస్తులు అక్రమ ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని నిలదీశారు. వరద నీరు వెళ్లకుండా పైపులకు అడ్డంగా మట్టి పోస్తే వరద నీరు పక్కనున్న పొలాల్లోకి నీరు ప్రవహిస్తుందని దీంతో తమ పంటలు నీటిలో మునిగిపోతాయని ఆందోళనకు దిగారు. గన్నేరువరం, ఇల్లంతకుంట పోలీసులకు సమాచారం ఇచ్చి మూడు గంటల అవుతున్న ఏ ఒక్క అధికారి రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక మాఫియాకు అధికారుల అండదండలు ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు చొరవ చూపి అక్రమ ఇసుక రవాణా అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

# నిబంధనలు అతిక్రమిస్తే ప్రైవేట్ ఆస్పత్రుల సీజ్

### జిల్లా వైద్యాధికారి హెచ్చరిక



**నేటీ సాక్షి సిరిసిల్ల (శివకుమార్):** ప్రైవేట్ ఆస్పత్రిలో తనిఖీ నిర్వహించి, నిబంధనలకు అనుసరించి ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలని ప్రైవేట్ ఆస్పత్రి నిర్వాహకులకు సూచిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించే ఆసుపత్రులను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హాస్పటల్ నిర్వాహకులకు సూచించడం అయినది. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వైద్యాధికారుల సమావేశంలో వందరోజుల హెల్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మండల వైద్యాధికారులతో మార్చి( 4) నాలుగో తేదీ నుంచి జూన్ 9 (వందరోజుల వరకు ) నిర్వహించే నాలుగు దశల్లో హెల్త్ మిషన్ ఆరోగ్య శిబిరాలలో మహిళలకు 30 సంవత్సరాల పైబడిన మరియు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు నిర్వహించే అసంక్రమిత వ్యాధులైన రక్తపోటు మధుమేహం గర్భాశయ, నోటి, రొమ్ము క్యాన్సర్ల వంటి సంబంధిత పరీక్షల లతోపాటు, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం తో పాటు, గర్భిణీ స్త్రీల పరీక్షలు, పిల్లల తల్లులు పరీక్షలు ప్రత్యేక వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిబిరాలు ఉంటాయని మండల వైద్యాధికారులకు ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగింది.

# జగిత్యాల జిల్లాలో పెద్దపులి కలకలం



**నేటి సాక్షి-మేడిపల్లి:** భీమారం మండలం మోత్కరావుపేట గ్రామంలో మూడు మూగజీవాలపై పెద్దపులి దాడి చేసిందని గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు రెండు రోజులుగా పెద్దపులి తమ గ్రామంలో సంచరిస్తుందంటూ గ్రామస్తులు బాయాందోళనలకు గురవుతున్నారు. విషయం తెలుసుకున్న అడవి శాఖ అధికారులు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలిస్తున్నారు గాయపడిన మూగజీవాలకు పశు వైద్యాధికారులు చికిత్స అందించారు.

# అరైవ్ అలైవ్ పట్ల అవగాహన

**మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి**




**నేటి సాక్షి-మేడిపల్లి:** మేడిపల్లి మండల కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేడిపల్లి 15 సంవత్సరాల వార్షికోత్సవం నిర్వహించిన సందర్భంగా మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అరైవ్ అలైవ్ ప్రోగ్రాం పై వార్షికోత్సవ కార్యక్రమంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా మైనర్ పిల్లల కి ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని విద్య నైపుణ్యం ప్రతిభ విద్యార్థుల్లో పెంపొందించేందుకు తల్లిదండ్రులతో పాటు స్కూల్లో ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులే తీసుకోవాలని సూచించారు. డిజిటల్ అరెస్టులు యూపీఐ పేమెంట్లు సైబర్ క్రైమ్ డ్రంక్ అండ్ డ్రైవ్ సీటు బెల్టు లేకుండా వాహనం నడపడం హెల్మెట్ లేని ప్రయాణం వల్ల జరిగే ప్రమాదల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్ వంటివి సోషల్ మీడియా పట్ల మహిళలు యువతులు యువకులు అప్రమత్తంగా ఉండాలని. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులు తల్లిదండ్రులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లింగాల హైస్కూల్‌లో సైన్స్ డే

**సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడుకు ఘనంగా సన్మానం చేసిన ఉపాధ్యాయులు**



**నేటి సాక్షి పాములపాడు:** లింగాల గ్రామంలోని, జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించిన సైన్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా నవీన్ కుమార్ గౌడ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం బి.గోపాల్, తదితర వక్తలు మాట్లాడుతూ సర్ సివి రామన్ ఎఫెక్ట్ విజయోత్సవం ఫలితమే ఈరోజు సైన్స్ డే జరుపుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులు మంచి ప్రాజెక్ట్ వర్క్స్ చేయడం గర్వకారణమని, అభినందించవలసిన విషయమని సోషల్ వర్కర్ నవీన్ కుమార్ గౌడ్ అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు సమాజ సేవకుడు నవీన్ కుమార్ గౌడ్ కు శాలువా కప్పి, పూలమాల మెడలో వేసి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థుల,తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదవి విరమణ పొందిన కరుణాకర్ రెడ్డి.



**నేటి సాక్షి చిలుకూరు (మొక్క వెంకన్న గౌడ్):** చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కరుణాకర్ రెడ్డి పదవినిరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎక్కడ పని చేసిన అంకితభావంతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుడిగా కరుణాకర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు ఈ సందర్భంగా అతన్ని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు పలువురుని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# ఏడుగురు పేకాటరాయులపై కేసు నమోదు

**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** ఏడుగురు పేకాట కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిన్నారెడ్డప్ప .తెలిపారు ఆయన కథనం మేరకు... చౌడేపల్లి పరిధిలోని గోసల కురుపల్లిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం ,అందింది వెంటనే పేకాట స్థావరంపై దాడులు చేయగా ఏడుగురు ,వ్యక్తులతో పాటు రూ 74650లు 5 సెల్ ఫోన్లు ఒక టూ వీలర్ ను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు, చేసినట్లు ఆయన వివరించారు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో రోడ్డు భద్రత

**విద్యార్థుల సురక్షిత ప్రయాణంపై అవగాహన సదస్సు**

**నేటి సాక్షి శంకర్ పల్లి: ( సుధాకర్ గౌడ్):** రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్ (Arrive Alive)' కార్యక్రమంలో భాగంగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్, మోకిల పోలీస్ స్టేషన్ సీఐ వీర్‌బాబు ఇతర పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక స్కూల్, కాలేజీలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ మరియు కాలేజీ బస్సులు సురక్షిత స్థితిలో ఉన్నాయో లేదో తరచూ తనిఖీ చేయాలని సూచించారు. అనుభవం ఉన్న డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. డ్రైవర్లకు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం (ఐతీఅఅని ఖఅఐ ఐతీఅజవ) మరియు డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ప్రాణాలు ఎంతో విలువైనవని, ప్రతి విద్యా సంస్థ భద్రతా నిబంధనలు పాటిస్తూ విద్యార్థులకు సురక్షిత ప్రయాణం కల్పించాలని పోలీసులు కోరారు.




# రక్తదానం చేసిన యువరైతు రైతు రామ్ రెడ్డి

**నేటి సాక్షి-మేడిపల్లి:** బక్కురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదర్శంగా నిలిచిన యువ రైతు మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన రాజాం కు శస్త్ర చికిత్స సమయంలో 2 యూనిట్ల రక్తం అవసరమని వైద్యులు సూచించగా, కుటుంబ సభ్యులు బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సంప్రదించారు. బక్కురి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ సూచన మేరకు ముందుకొచ్చిన రాయికల్ మండలం ఆలూరు గ్రామానికి చెందిన మెక్కొండ రాంరెడ్డి, యువరైతు రక్తదానం చేసి మానవతా సేవకు నిదర్శనంగా నిలిచాడు.సమయానికి రక్తం అందడంతో రాజం ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన మెక్కొండ రాంరెడ్డి, ని బక్కూరి ఫౌండేషన్ చైర్మన్ నరేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు.



# చిలుకూరు ఎంపీడీవోగా ముక్కపాటి నరసింహారావు



**నేటి సాక్షి చిలుకూరు (మొక్క వెంకన్న గౌడ్ ):** చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న ముక్కపాటి నరసింహారావు చిలుకూరు మండల పరిషత్ ఎంపీడీవోగా గిరిబాబు పదవి విరమణ పొందడంతో ఎఫ్ఎసి ఎంపీడీవోగా ఇదే కార్యాలయంలో ఎంపీలుగా పనిచేస్తున్న ముక్క పార్టీ నరసింహారావును నియమించారు ఈ మేరకు ఆయన మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా మండల పరిషత్ సిబ్బంది నరసింహారావును అభినందించారు..

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న స్పీకర్, టీపీసీసీ అధ్యక్షులు

**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పవిత్ర రమజాన్ మాసం సందర్భంగా వికారాబాద్ పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావం మరియు మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెంపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ లౌకికవాదం, సామాజిక న్యాయం మరియు సమానత్వానికి కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అన్ని మతాలకు సమాన గౌరవం కల్పించడం ప్రభుత్వం మరియు రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీల్లో వసూళ్లే 'టార్గెట్'

- జగిత్యాల జిల్లాలో కలకలం కలెక్టర్‌కు ఏఐటీయూసీ ఫిర్యాదు
- సిబ్బందిపై ఒత్తిడి ఆరోపణలు తక్షణ విచారణకు డిమాండ్



**నేటి సాక్షి - జగిత్యాల బ్యూరో,( రాధారపు నర్సయ్య ):** జగిత్యాల జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో గత ఆరు నెలలుగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జగిత్యాల జిల్లా శాఖ సత్యప్రసాద్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు సమర్పించి, తక్షణ విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, కొందరు సూపర్వైజర్లు, సీడీపీవోలు వివిధ కార్యక్రమాల పేర్లతో ఒక్కో అంగన్‌వాడీ సెంటర్ నుంచి పదివేల రూపాయలకు పైగా వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. 'ఏ కార్యక్రమం జరిగినా ఇంత ఇవ్వాల్సిందే' అంటూ టీచర్లు, ఆయాలను ఒత్తిడికి గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.గతంలో ఆరోపణలు ఎదుర్కొని బదిలీ అయిన ఓ ఉన్నతాధికారి తన కుమార్తె వివాహం పేరుతో జగిత్యాల ప్రాజెక్టుల నుంచి రూ.10 లక్షలు, ధర్మపురి ప్రాజెక్టు నుంచి రూ.5 లక్షల 'టార్గెట్' విధించి వసూలు చేసినట్లు కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. వేసవి సెలవుల్లో జీతాలు వచ్చాయని కారణం చూపుతూ ప్రతి సెంటర్ నుంచి టీచర్ నుంచి రూ.1000, ఆయా నుంచి రూ.500 చొప్పున రూ.1500 వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం చెల్లించిన రూ.12 వేల బిల్లులపై ప్రతీ బిల్లుకు రూ.2000 చొప్పున వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదనంగా బతుకమ్మ కార్యక్రమం పేరుతో ఒక్కో సెంటర్ నుంచి రూ.1500, దసరా మామూలు పేరుతో రూ.1000, జనవరి 1 బహుమతుల పేరుతో మరో రూ.1000 వసూలు చేసినట్లు ఆరోపించారు. డబ్బులు ఇవ్వని సిబ్బందిని 'టార్గెట్ చేస్తాం'అంటూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని యూనియన్ ప్రతినిధులు ఆరోపించారు. అర్హతలేమి ఉన్నప్పటికీ ఒక సూపర్వైజర్‌కు సీడీపీవోగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో అనేక అక్రమాలు జరుగుతున్నాయని అంగన్‌వాడీ టీచర్లు ఆరోపిస్తున్నట్లు ఫిర్యాదులో స్పష్టం చేశారు. మొత్తం వ్యవహారంపై జిల్లా స్థాయిలో సమగ్ర విచారణ జరిపి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. అక్రమ వసూళ్లు నిలిపివేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం అని యూనియన్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ అంశంపై కొంతమంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను సంప్రదించగా ఆరోపణల్లో వాస్తవం ఉందని వారు ఒప్పుకున్నట్లు తెలిసింది. అయితే తమ పేర్లు వెల్లడిస్తే పరిపాలనా వేధింపులు ఎదురయ్యే అవకాశం ఉందని, గోప్యత కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. 'ఇలాంటి వసూళ్లు కొత్తేమీ కావు. చాలా కాలంగా వివిధ పేర్లతో డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇవ్వకపోతే మెమోలు, బదిలీల బెదిరింపులు వస్తున్నాయి'అని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. పిల్లల పోషకాహారం, గర్భిణీలు..స్తన్యమాతల ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన అంగన్‌వాడీ వ్యవస్థలో ఇలాంటి ఆరోపణలు రావడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి ఆరోపణల నిజానిజాలు వెలికితీసి, బాధ్యులపై చర్యలు తీసుకుంటేనే సిబ్బందిలో నమ్మకం పునరుద్ధరించబడుతుందని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.!